ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -182 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం10 అక్టోబర్ 2025

# రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి...!

## వ్యవసయారంగంపై సమీక్షలో సిఎం చంద్రబాబు


**రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి**

**సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి**

**క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి**



అమరావతి,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):** రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను మిగతా 2లో...



# మరోసారి డీఎస్సీ

## నవంబర్‌లో టెట్, జనవరిలో నోటిఫికేషన్, మార్చిలో పరీక్ష!

**ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహణ హామీకి కట్టుబడి ఉన్నామన్న మంత్రి లోకేశ్**

**రాష్ట్రంలో 11 కొత్త జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కార్యాచరణ**

**ఉత్తమ ఉపాధ్యాయులను అధ్యయనం కోసం సింగపూర్ పంపాలని నిర్ణయం**

**అమరావతిలో రూ.100 కోట్లతో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణం**

**మధ్యాహ్న భోజనంలో 'కడప స్మార్ట్ కిచెన్' మోడల్ రాష్ట్రవ్యాప్తంగా అమలు**

అమరావతి,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా, ఈ ఏడాది నవంబర్ చివరి వారంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించి, 2026 జనవరిలో డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మార్చిలో పరీక్షలు పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి కొత్త ఉపాధ్యాయులు మిగతా 2లో...



# పేదలకు వైద్యం అందకుండా కుట్రలు

**ప్రైవేట్‌కు మెడికల్ కాలేజీల అప్పగింత**

**తమ హయాంలో పేదల కోసం 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు**

**నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన**

**కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**





# మత్స్యకారుల సమస్యలకు వందరోజులలో యాక్షన్ ప్లాన్

**ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం**

**రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్**

**సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం**

**వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం**

**సమస్యలు పరిస్కరించకుండా దాటవేసే మనిషిని కాదు**

**అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసి వెళతా**

**ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ**

కాకినాడ,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):** ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. మిగతా 2లో...



# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు

వ్యవసాయశాఖ డైరెక్టర్‌గామనజీర్ జిలానీ

ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్




2లో.

# బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే


## స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ -నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు

**కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

**రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు**

**నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి**

హైదరాబాద్,,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. మిగతా 2లో...




# ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

**బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతోనే ఈ నిర్ణయం**

ఎన్నికల కోడ్‌తో సహా అన్ని కార్యక్రమాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటన

తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనున్న వైనం




2లో.

# పేదలకు వైద్యం అందకుండా కుట్రలు

**ప్రైవేట్‌కు మెడికల్ కాలేజీల అప్పగింత**

**తమ హయాంలో పేదల కోసం 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు**

**నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన**

**కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**



అనకాపల్లి,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):** పేదలకు వైద్యవిద్యను దూరం చేసే కుట్రలు ప్రభుత్వం చేస్తోందని మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ ఆరోపించారు. తన హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల కోసం మేం ఆలోచన చేస్తే పెద్దల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. దీంతో పేదలు వైద్యానికి దూరం అవుతారని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై జగన్ ఘాటుగా వ్యాఖ్యానించారు. గురువారం నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణను కుట్రగా వర్ణించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చడం ద్వారా వారిని అన్యాయానికి లోనుచేస్తారని జగన్ ఆరోపించారు. తమ పాలనలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయబడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడం వల్ల పేదవారికి వైద్యం అందించడం అసాధ్యమవుతుందని, అందుకే ప్రభుత్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి తెచ్చినట్లని పేర్కొన్నారు. నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టడం, కోవిడ్ సంక్షోభంలో రూ.500 కోట్లు ఖర్చు చేసి, ఈ మెడికల్ కాలేజీ పూర్తయిన తర్వాత 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందించనున్నట్టు జగన్ అన్నారు. అయితే, ప్రైవేట్ పరంగా మార్చడం వల్ల పేదవారికి వైద్యం ఎలా అందుతుందన్న ప్రశ్నను జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలలో ఏడు కాలేజీలు పూర్తయ్యాయని.. అందులో 5 కాలేజీలలో 2023-24 సీట్లతో క్లాసులు ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీల క్లాసులు కూడా మొదలైనట్లు జగన్ పేర్కొన్నారు. ఐతే అమరావతిలో లక్ష ఎకరాల భూమి, రోడ్లు, డ్రైనేజ్, కరెంట్, నీళ్ల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నా, మెడికల్ కాలేజీలకు 5,000 కోట్లు ఖర్చు చేయలేదని, వాటిని ప్రైవేట్ పరంగా మార్చడం పేదవారికి అన్యాయం చేస్తున్నదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఆధునిక మెడికల్ కాలేజీలు పేదలకు ఉచిత వైద్యం, మెడిసిన్ చదవడానికి అవకాశాలు అందించే దేవాలయాలు, వాటిని ప్రైవేట్ పరంగా మారుస్తూ రాజకీయ లాభాల కోసం వినియోగించడం తట్టుకోలేమని ఆయన అన్నారు. జగన్ వెంట బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, విడుదల రజని తదితరులు ఉన్నారు.

# మత్స్యకారుల సమస్యలకు వందరోజులలో యాక్షన్ ప్లాన్

(మొదటి పేజి తరువాయి)

ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ




మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు. ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.



# బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

## పలు కీలక నిర్ణయాలు తీసుకనే అవకాశం



అమరావతి,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ )::** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగనున్నది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఈ కేబినెట్ సమావేశంలో రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. అలాగే అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టి÷డ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అంతేకాకుండా.. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించే ఛాన్స్ ఉంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవాహాల కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం తెలపనుంది కేబినెట్. పలు సంస్థలకు భూ కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

అమరావతి,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):**

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్‌ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్‌ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్య

ఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: నూరూల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీథర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

-------------

# రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి...!

(మొదటి పేజి తరువాయి)

సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ-ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్‌లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

**బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతోనే ఈ నిర్ణయం**

హైదరాబాద్,,**అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):**

తెలంగాణలో జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు అనూహ్యంగా బ్రేక్ పడింది. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో, ఎన్నికల నోటిఫికేషన్‌ను తక్షణమే నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) గురువారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని పేర్కొంది.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ల అమలుకు సంబంధించి హైకోర్టు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును అనుసరించి, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లవద్దని స్పష్టం చేసింది. దీంతో కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ, ఎన్నికల కోడ్ అమలుతో పాటు నోటిఫికేషన్‌కు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిలిపివేయాలని ఎస్ఈసీ నిర్ణయించింది.ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు జరగాల్సిన ఎన్నికల ప్రక్రియ ప్రస్తుతానికి నిలిచిపోయింది. హైకోర్టు తీర్పు, ఆ తర్వాత ఎస్ఈసీ తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీసీ సంఘాలు, పలు రాజకీయ పార్టీలు ఈ పరిణామంపై తమ స్పందనలను వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘం తదుపరి కార్యాచరణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇటీవల తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ ఈ నెల 9న ప్రారంభమై నవంబర్ 11న ముగియాల్సి ఉంది. కానీ, హైకోర్టు తీర్పుతో ఈ ప్రక్రియ అర్ధంతరంగా నిలిచిపోయింది.

# మరోసారి డీఎస్సీ

(మొదటి పేజి తరువాయి)

విధుల్లో చేరేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సచివాలయంలో గురువారం విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ, టెట్ పరీక్షలకు అభ్యర్థులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన 423 వినతుల్లో ఇప్పటికే 200 పరిష్కరించామని, మిగిలినవి విధానపరమైన, ఆర్థికపరమైన అంశాలతో ముడిపడి ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని మంత్రి లోకేశ్ తెలిపారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు పటిష్ఠమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇందుకోసం బేస్‌లైన్ టెస్టుల నిర్వహణకు విధివిధానాలు సిద్ధం చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు డిసెంబర్ నాటికే సిలబస్ పూర్తి చేసి, ఆ తర్వాత 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు.విద్యా వ్యవస్థలో వినూత్న పద్ధతులను అధ్యయనం చేసేందుకు, రాష్ట్రంలోని 78 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్ పర్యటనకు పంపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, రాష్ట్రానికి కొత్తగా మంజూరైన 11 జవహర్ నవోదయ విద్యాలయాల పనులను వేగవంతం చేయాలని కోరారు.విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కూడా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతిలో రూ.100 కోట్ల భారీ వ్యయంతో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి ఉత్తమమైన డిజైన్‌ను ఎంపిక చేసేందుకు 'హ్యాకథాన్' నిర్వహించాలని మంత్రి లోకేశ్ సూచించారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లోని గ్రంథాలయాలను ఆధునికీకరించాలని, స్థానిక సంస్థల నుంచి రావాల్సిన లైబ్రరీ సెస్సును వసూలు చేయాలని ఆదేశించారు.

# భూసేకరణ చట్టం అమలు చేయాలి

## - రైతు సంఘం నాయకులు రమేష్ కుమార్,



**పాణ్యం, ప్రతినిధి, అక్టోబర్,09(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** పాణ్యం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్.జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు .సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్.రైతు సంఘం జిల్లా మహాసభల కరపత్రలను విడుదల చేశారు .ఈ సందర్భంగా టి రమేష్ కుమార్ మాట్లాడుతూ.నంద్యాల జిల్లాలో పాణ్యం మండలం పిన్నాపురం సోలార్ ప్రాజెక్టులు.కల్వకుర్తి నుంచి జమ్మలమడుగు వరకు 167 హైవే రోడ్డు.కర్నూలు నుంచి అమరావతి వరకు హైవే రోడ్డు లకు.ప్రభుత్వ భూ సేకరణ చేసే సందర్భాలలో రైతుల పక్షాన నిలిచి 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని రైతుల కు చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఉద్యమాలు చేపట్టడం జరిగింది కూటమి ప్రభుత్వం ప్రకటించిన పంటల సహాయము 20 వేల రూపాయలు రైతుల అందరికీ ఇవ్వాలని రైతుల అన్ని రకాల పంటలకు ఉచిత పంటల బీమా పథకం వర్తింపజేయాలని ఆత్మహత్య చేసుకున్న రైతులకు.కౌలు రైతులకు అందరికీ పదివేల రూపాయల ఆర్థిక సాయం చేయాలని వ్యవసాయానికి ఉచిత కరెంటు కొనసాగించాలని.మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వ్యతిరేకంగా జీవో 22ను రద్దు చేయాలని.వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా లో ఆత్మకూరులో జరుగు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రెండవ మహాసభలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ప్రసాదు రైతులు బషీర్ .గోపాల్ రవి.భూపాల్ .తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ చిట్టిబొట్ల భరద్వాజ శర్మను సన్మానించిన నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):**శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని చిట్టిబొట్ల భరద్వాజ శర్మకి నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, త్యాగరాజు స్వామి దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ ఎంతో సౌమ్యుడని కొనియాడారు. ఆ పరమేశ్వరుడికి సేవ చేసుకునే అవకాశం రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. చిట్టిబొట్ల భరద్వాజ శర్మ శ్రీశైలం దేవస్థానం ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని, మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు. అనంతరం నాయి బ్రాహ్మణ మిత్రులు తిరుపతయ్య, పెద్ద రాంపుల్లయ్య, రామ మద్దయ్య విశ్వనగర్ టీడీపీ ఇంచార్జ్, జిల్లెల్ల చిన్న రాంపుల్లయ్య ప్రెసిడెంట్, దుర్వేసి వెంకటేశ్వర్లు (ప్రెసిడెంట్) లు దుశాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అలాగే ఈనెల 18న శ్రీ ధన్వంతరి మహర్షి జయంతిని పురస్కరించుకొని నంద్యాల శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం నిర్వహించే నాదస్వరం విద్వాంసులకు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ధన్వంతరి వైద్యులకు, వచ్చిన అతిథులకు గౌరవ సన్మానం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## మహానంది లో ప్రముఖుల పూజలు



**మహానంది, అక్టోబర్9, (రిపబ్లిక్ న్యూస్):**మహానందీశ్వరుని సన్నిధిలో విడివిడిగా ప్రముఖులు పూజలు నిర్వహించారు. గురువారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన ఐ పి ఎస్ దంపతులు శివశంకర్ రెడ్డి, మనీషా రెడ్డి లు ,నంద్యాల విజయ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ దంపతులు శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితి ప్రకారం వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ ల వేద మంత్రోత్సరణల మధ్య సూపర్డెంట్ శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య లు కండువా కప్పి స్వామివారి చిత్ర పటంతో పాటు ప్రసాదాలను అందజేశారు.

## పేకాట రాయుల అరెస్ట్.




**గుత్తి అక్టోబర్ 09 ( రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి మండల పరిధిలోని జక్కలచెరువు గ్రామ చివర్లలో పేకాట ఆడుతున్న పేకాటరాయలపై గురువారం పోలీసు దాడులు నిర్వహించడం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్ డిఎస్పి శ్రీనివాసులు ఉత్తర్వులతో గుత్తి సీఐ రామారావు, ఎస్సై సురేష్, సిబ్బందితో కలిసి రాబడిన సమాచారం మేరకు గుత్తి మండలం జక్కలచెరువు గ్రామ శివారులలో పేకాట ఆడుతున్నటువంటి జక్కలచెరువు గ్రామానికి చెందిన 10 మందిని పట్టుకొని వారి వద్ద నుండి 18200/- డబ్బులను, పేకముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగినదనీ వారు తెలిపారు.

# సూపర్ జీఎస్టీ తో ఎంతో ప్రయోజనం






**మహానంది,అక్టోబర్9, (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ తో ప్రజలకు ఎంతో ప్రయోజనము అని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి తెలిపారు.గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల మాదిరిగానే ఈ సూపర్ జీఎస్టీ కూడా ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర సరుకులపై కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి ప్రజలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్లు, విడిభాగాలకు, పంట రక్షణ, పోషణకు సంబంధించిన ఉపకరణాలకు, అత్యాధునిక వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసినందున సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని రెడ్డి, టిడిపి నాయకులు మారెడ్డి జయరాముడు,మారెడ్డి సుబ్రహ్మణ్యం,ఆత్మకూరు మార్కెట్ యార్డు కమిటీ మెంబర్ మారెడ్డి కుమారి,ఉపసర్పంచ్ ఉసేని,భూపాల్ రెడ్డి, రామయ్య, నాగరాజు,మిద్దె చంద్రశేఖర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులు మారడం లేదు.

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్

### అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కూటమి నేతలు






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9)**రాష్ట్ర ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలు మారడం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని వైసీపీ నేతలు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే తప్పుచేయడానికి కూడా ఆలోచించే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజలు వైసీపీ నేతల ఆగడాలన్నీ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రికార్డులు.. కాల్చివేశారు





**మంత్రాలయం, అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్ ):** నియోజకవర్గ కేంద్రం మైన మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన రికార్డులను కాల్చి వేశారు.ఈ సందర్బంగా గురువారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ప్రజలు రహదారి వెంట అటు ఇటు వెళుతున్న ప్రజలు కార్యాలయానికి సంబంధించిన వివిధ ఫైళ్లను, రికార్డులను, కార్యాలయంకు ఎదుట సిమెంటు రోడ్డు పక్కన కాలువలో తగలబెట్టడంతో ప్రజల నుంచి వివిధ ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిన్నటి నుండి రెండు రోజులుగా రికార్డులను కొన్ని కొన్నిగా కాల్చి వేస్తున్నారని ఇంకా కాల్చడానికి సిద్ధంగా ఉన్నాయని అభివృద్ధి కార్యాలయంలో అభివృద్ధికి సంబంధించిన పేపర్లు కాల్చివేయడం ఏమిటని ప్రజలు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలో పేపర్స్, రికార్డులు, అడ్డు దిగిడ్డంగా పడేశారు. అభివృద్ధికి సంబంధించిన రికార్డులను ఇలా పారవేస్తే ఎలా అని ప్రజల ఆరోపిస్తున్నారు.

# పెండింగ్ లో వున్నా ఫీజ్ రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్)**

గురువారం నాడు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వెల్దుర్తి మండలంలోని కేవిఆర్ జూనియర్ కళాశాల లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ( %=ఎఫ్%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం(%ూఖ%) జిల్లా అధ్యక్షుడు అయ్యన్న, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్(%ూూఫ%) ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నాగ సురేంద్ర యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకుగత6సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 6400 కోట్లకు పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన విద్యార్థుల సమస్యలు మాత్రం



పరిష్కారం కాలేదని అన్నారు. అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ ఎంబీఏ ఎంసీఏ బి ఇ డి లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులు కూడా స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.లేక పోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ

# ప్రధాని పర్యటన కు పకడ్బందీ భద్రత

## ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్,

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్9)**

**ఈ నెల 16 వ తేదీన** కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ సంధర్బంగా గురువారం కర్నూలు , ఓర్వకల్లు మండలం , నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో బహిరంగ సభ ప్రాంతం దగ్గర ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ.ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి సెక్టారు కు ఇంచార్జ్ లుగా , భద్రతా పర్యవేక్షణ అధికారులుగా పోలీసు ఉన్నతాధికారులు ఉంటారన్నారు. సిఐలు, ఎస్సైలు లైజనింగ్ ఆఫీసర్లుగా ఉంటారన్నారు. భద్రతా పరంగా







ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. అధునాతన సాంకేతికత పరిజ్ఞానం వినియోగించాలన్నారు.అనంతరం హెలిప్యాడ్ ప్రాంతాలు , వివిఐపి కాన్వాయ్ పర్యటించే ప్రాంతాలు, వివిఐపి గ్యాలరీలు, పబ్లిక్ గ్యాలరీల ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**అవుకు అక్టోబర్ 10 రిపబ్లిక్ (న్యూస్)** అవుకు మండలం తెలుగు పేటకు చెందిన శేగు గురువయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల మేరకు గురువయ్య అనే వ్యక్తి భార్య గంగజనమ్మ నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన భర్త గురవయ్య తాగుడుకు బానిసై ఈనెల 8వ తేదీన ఇంట్లో పురుగుల మందు తాగడం జరిగింది.కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం అవుకు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే గురువయ్య మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో తల్లి అంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.

## ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలంలో బీజేపీలో చేరికలు

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**



గురువారం ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని జుజ్జూరు మరియు గూడెం మాధవరం గ్రామాల నుండి పలువురు ప్రముఖులు భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఈ చేరికలు బీజేపీ మండల అధ్యక్షులు కనితి సుబ్బారావు పిలుపు మేరకు, పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సమక్షంలో పార్టీ జిల్లా కార్యాలయంలోజరిగాయి.ఈ కార్యక్రమంలో మూలా వెంకటేశ్వరరావు (జక్కన్న), మాదిరాజు వెంకటేశ్వరరావు, తిరుమల చెట్టు నాగరాజు, కోలా నాగరాజు, కామిశెట్టి స్వామి, కోటగిరి రంగ, కొనుగోటి సైదా తదితరులు పార్టీలో చేరారు.చేరిక కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు:పిట్టల శ్రీదేవి %-% నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్పొరుగండి నరసింహారావు %-% ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శికొణిదల జోగేశ్వరరావు %-% జిల్లా కార్యవర్గ సభ్యుడుమునగంటి కామేశ్వరరావు %-% నందిగామ పట్టణ పార్టీ అధ్యక్షుడుగుత్తా బాలకృష్ణ %-% చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడుతొర్లి కొండ సీతారామయ్య %-% మాజీ కన్వీనర్చిరుమామిళ్ల శ్రీనివాసరావు %-% మాజీ కో-కన్వీనర్సీనియర్ నాయకులు: సైదా, మహంకాళి కోటేశ్వరరావు, ఎర్రగొర్ల లక్ష్మణ్, తుటారి వెంకటకృష్ణమహిళా నాయకులు: మేకల రోజా, గంగోలు జయశ్రీ, దేవరకొండ రమాదేవిఈ కార్యక్రమం బీజేపీ బలో పేతానికి, గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతకు వేదికగా నిలిచిందని నేతలు పేర్కొన్నారు.

# స్కూల్ సాయిల్ హెల్త్ కార్యక్రమం






**గుత్తి అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం లోనిగుత్తి మోడల్ స్కూల్ మరియు , రజాపురం స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం లో భాగంగా7,8,9,11 వ తరగతి శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ శాంపుల్ కలెక్షన్, సాయిల్ శాంపుల్ టెస్టింగ్ జనరేషన్ ఆఫ్ సాయిల్ హెల్త్ కార్డ్స్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరింగింది.భూసార పరీక్ష కేంద్రం నుండి వచ్చిన బి.ఆర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్, మొబైల్ అప్లికేషన్, నేల ఆరోగ్యం మరియు వ్యవసాయంలో దాని ప్రాముఖ్యత మరియు సేఫ్ హ్యాండ్లింగ్ ఆఫ్ కెమికల్స్ గురించి పిల్లలకు వివరించడం జరిగింది భూసార పరీక్ష కేంద్రం ఏవో శ్రీమతి నివేదిత మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల గురించి, విశ్లేషణ పద్ధతుల గురించి మేజరు మరియు సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గురించి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుత్తి ముస్తాక్ అహ్మద్ గుత్తి మోడల్ స్కూల్ టీచర్ విశాలాక్ష్మి, రజాపురం బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి గారు, సైన్స్ టీచర్ శశికళ లావణ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది రవితేజ, అరుణ, నరేంద్ర పాల్గొనడం జరిగింది.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రత కట్టుదిట్టం

### -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడుకర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా సందర్భంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు నంద్యాల రోడ్డు,రాగ మయూరి ప్రాంతంలో బాంబ్ స్క్వాడ్, పోలీసు బృందాలు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో గస్తీ బలపరచి ప్రజల భద్రతను నిర్ధారిస్తున్నారు.

# టీడీపీ నుండి వైసిపీ లోకి చేరికలు

### - 51 కుటుంబాలు చేరిక

### - సాధారంగా ఆహ్వానించిన ఇంచార్జి బుట్టా రేణుక





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ల సారథ్యంలో గోనెగండ్ల మండల అధ్యక్షుడు కె.వి. కృష్ణారెడ్డి,జిల్లా నాయకులు గోనెగండ్ల నాగేష్ నాయుడు గార్ల సమక్షంలో గోనెగండ్ల మండలం "పిల్లిగుండ్ల" గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కందనూలు వెంకటేష్,కురువ రవికుమార్,వలుకూరు శివ,కొమ్మల శేఖర్,కురువ శ్రీనివాసులు,కురువ రాముడు,హరిజన సుధాకర్,హరిజన భాస్కర్,కురువ వెంకటేష్, కురువ పరమేష్,మంగలి సోమన్న,హరిజన ప్రవీణ్, బోయ విష్ణుకుమార్,హరిజన చిన్న దుబ్బన్న తో పాటు 51 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఇంచార్జి మాట్లాడుతూ "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తున్న నిజమైన ప్రజా పార్టీ. మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని.పార్టీ శక్తిని మరింత బలపరిచే దిశగా ఈ చేరికలు చాలా ముఖ్యమైనవిఅని,ప్రతి కార్యకర్తకు పార్టీలో గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తాము అని, 2029 లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో కె.ఆర్.మురారి రెడ్డి, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు బి.ఆర్ బసి రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దొరబాబు,ఉరుకుంద రెడ్డి,పెద్ద మర్రి వీడు దేవేంద్ర, ఒంటరిదిన్నె రాజారెడ్డి, కైరవాడి శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం

## ప్యారా లీగల్ వాలెంటీర్లకు శిక్షణ తరగతులు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.కబర్ధి మరియు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ఆధ్వర్యంలో ప్యారా లీగల్ వాలెంటీర్లకు 09-10-2025 నాడు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమం నందు ప్యారా లీగల్ వాలెంటీర్లకు బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్నం నిరోధక చట్టం, కార్మిక సంక్షేమ చట్టం, వినియోగదారుల రక్షణ చట్టం, రెవెన్యూ చట్టం, పిల్లల సంరక్షణ చట్టం, మున్నగు చట్టాల గురించి ప్యారా లీగల్ వాలెంటీర్లలకు అవగాహన కల్పించడం జరిగింది. లోక్ అదాలత్ లో తగాధా లకు తక్షణ పరిష్కారం లభిస్తుందని ఈ తీర్పుల పై అప్పీల్కు వీలులేదని చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి ఇప్పించడం జరుగుతుందని మరియు లీగల్ సర్వీసెస్ సేవలను గురించి పౌరులందరికీ ప్యారా లీగల్ వాలంటీర్లు అవగాహన కల్పించాలని కోరారు.



# ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాల్సిందే

### -వైసిపి ఇన్చార్జి బుట్టా రేణుక




**ఎమ్మిగనూరు, అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్):**
నందవరం మండలం మాచాపురం గ్రామం లో వైసీపీ ఇంచార్జి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ లు ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు మాచాపురం కోటేశ్వరరావు అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశము మరియు గ్రామ అనుబంధ కమిటీలు నిర్వహించడం జరిగింది. ఇంచార్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అరకొరగా అమలు చేస్తున్న పథకాల్లో అన్ని కోతలే ఉన్నాయని, బాబుకు చిత్తశుద్ధి ఉంటే సూపర్ సిక్స్ పథకాలు ఇచ్చిన హామీలన్నీ నిజంగా నేరవెర్చేవారని,ఇంటింటికీ వెళ్లి చంద్ర బాబు మోసాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16నెలలు అయ్యిందని, సూపర్ సిక్స్ పథకాలను అరకొరగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కె ఆర్.మురారి రెడ్డి, కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి,ముగతి విరుపాక్షి రెడ్డి, నరహరి రెడ్డి, మాట్లాడుతూ లిక్కర్ స్కామ్లో మునిగిన కూటమి నేతలు. ఇటీవల వెలుగులోకి వచ్చిన లిక్కర్ స్కామ్లో కూటమి నేతలే ఉన్నారన్నారు. కూటమి నేతలు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసం మద్యం కుంభకోణాల్లో మునిగిపోయారని మండిపడ్డారు. మొన్న పోలీసులకు పట్టుబడిన లిక్కర్ సరఫరా రాకెట్లో ఉన్న సంబంధాలు ఎక్కడికి దారి తీస్తున్నాయో రాష్ట్ర ప్రజలకు



తెలుసన్నారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ మురారెడ్డి, రాష్ట్ర మేధావుల సంఘం నాయకులు కేఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, సీనియర్ నాయకులు రామకోటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు సోమల గూడూరు వెంకటేశ్వర రెడ్డి, నియోజవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు నది కైరవాడి చాంద్ బాషా, మండల యూత్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, మండల కార్యదర్శి నది కైరవాడి వెంకటేష్, జిల్లా స్టూడెంట్ విభాగం నాయకులు ప్రకాష్ రెడ్డి, నందవరం ఎల్లా గౌడ్,రమేష్ గౌడ్, మీసాల సంపత్ గౌడ్, నాగలదిన్నె మాజీ సర్పంచ్ ప్రభాకర్, నరసింహులు, ఎంపిటిసి అతువుల్లా, జిల్లా బీసీ నాయకురాలు హాలహర్వి సావిత్రమ్మ,, చిన్న కొత్తలి సోమన్న చిన్న కొత్తలి సోమన్న,హనుమంతు, మాచపురం గ్రామ నాయకులు కోటేశ్వరరావు, సర్పంచ్ కిష్టప్ప, సత్యన్న, గాలిన్న, గోపాలు, భీమన్న, దస్తగిరి, మోహన్ డీలర్, శివ, చంద్రశేఖర్ రెడ్డి, బసిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10తేదీనుండి బోధనేతర పనులు బహిష్కరణ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9)**
కర్నూలు జిల్లా ఫ్యాప్టో రాష్ట్ర వ్యాప్తంగా ది.10-09-25 నుండి బోధనేతర మరియు విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు తీర్మానించిన కారణంగా రాష్ట్ర ఫ్యాప్టో తీర్మానం మేరకు నేటి సాయంత్రం కర్నూలు జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ భాస్కర్ ఆధర్వ్యం లో కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారిణి శ్రీమతి వెంకట నారాయణమ్మ కి మరియు కర్నూలు జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.రేపటి రోజు నుంచి కర్నూలు జిల్లా లోని అన్ని పాఠశాల ల యందు హాజరు మరియు విద్యార్థుల భోజన పథకం సంబంధించిన ఆన్లైన్ పని తప్ప మిగతా బోధనేతర పనులు అన్నింటినీ పూర్తిగా బహిష్కరించడం జరుగుతుందని , ఉపాధ్యాయులు గా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించటానికి కృషి చేస్తాం అని, గూగుల్ షీట్ సమాచారం పంపడం, ఆన్లైన్ సమావేశాలు మొదలైన బోధనేతర పనులు అన్నింటినీ బహిష్కరిస్తామని నాయకులు కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారిణి కి మరియు కర్నూలు జిల్లా విద్యాధికారికి వ్రాత పూర్వకంగా మరియు ప్రత్యక్షంగా తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమం యందు నవీన్ పాటిల్ (యు టి ఎఫ్), గోకారి ( ఎస్ టి యు), జనార్ధన్ (ఎస్ టి యు)మరియానందం(ఎ పి టి ఎఫ్ 1938), మధుసూదన్ రెడ్డి (అప్టా ), హుస్సేన్ (ప్రధానోపాధ్యాయ సంఘము),నందీశ్వరుడు(బి టి ఎ), రోశన్న (డి టి ఎఫ్) మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో పేదలకు రెండు సెంట్లు ఇంటి జాగా ఇవ్వాలి

### సిపిఐ పార్టీ డిమాండ్

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
గురువారంభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఇంటి స్థలాల సాధన సమితి ఆధ్వర్యంలో ఈరోజు సచివాలయం 97మరియు 107 108ముందు 11 గంటలకు ధర్నా చేయడంజరిగినది, ఈ ధర్నాకార్యక్రమానికి పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు అన్వర్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈసమావేశం కిముఖ్యఅతిథులుగా హాజరైన సిపిఐ కర్నూలునగర సహాయకార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు ఈ సమావేశం హాజరై వారు మాట్లాడుతూ కర్నూలునగరంలోఉండే ప్రతి ఒక్క పేదవారికి ఇంటి స్థలం ఇచ్చేదాకా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అందులో భాగంగా సదా శివన్ నగర్ ఎన్టీఆర్ కాలనీ (ఎన్టీఆర్ బిల్డింగులు) డబ్ల్యూఎస్ కాలనీ నాగుల కట్ట ఈప్రాంతాలలోఅధికంగా ఎస్సీ మైనారిట



ీబిసిలుసంబంధించిన పేదవారు ఎక్కువగా ఉన్నారని, వీరికి దాదాపుగా 15 సంవత్సరాలుగా ఒక్క పేదోడికి కూడా ఇంటి స్థలం ఇచ్చిన పరిస్థితి లేదని గత పాలకులు ఇందిరమ్మ గృహాలకట్టించి మధ్యలోనే వదిలేయడం జరిగినది ,ప్రభుత్వం పెట్టిన ఖర్చంత వృధాగా అయిపోయింది అంతలోనేప్రభుత్వాలు మారడంతో టిట్కో గృహాలుపేరుతో ప్రజలతో డబ్బులు కట్టించుకుని పదివేల ఇండ్లను మంజూరు చేసినారు ఇక్కడ ప్రజల డబ్బులు వృధా కావడానికి కారణమవుతుంది వాటిని గత ప్రభుత్వం వాటి పూర్తి చేయలేదు లబ్ధిదారులకు ఎ ఇండ్లు అందలేదు ఇవన్నీ ఉండగానే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలోకర్నూలునగర పేదలకు ఇంటిస్థలంపట్టాలు ఇచ్చారే గాని ఒక్కరికి కూడాఇండ్లు నిర్మించిఇవ్వలేదు చంద్రబాబు నాయుడు గారు మా ప్రభుత్వం అధికారంలో కివస్తేపట్టణప్రాంతంలో నీ పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకోవడం జరిగింది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 16 నెలలు గడుస్తున్నఇప్పటిదాకా ఇంటి స్థలాలు ఇస్తామంటున్నారే తప్ప ఎక్కడ కూడాకార్యచరణ మొదలు పెట్టలేదు కావున తక్షణమే కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీని నిలబెట్టుకోని పేదలకు నివాసయోగ్యమైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదులక్షల రూపాయలు తక్షణమే ఇవ్వాలని పేదలకు ఇంటిజాగా వచ్చేవరకు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు ఈ ధర్నాకార్యక్రమంలో ఇంటి స్థలాల సాధన సమితి కర్నూలు నగర కన్వీనర్ రబియా పార్టీ సమితి సభ్యులురహమతుల్లా కృష్ణ నాయక్ రామాంజనేయులు అబ్రహం యాకోబు మురళి ఇమాం బేగం లచ్చుమ్మ రాజన్న మొదలగు వారు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్)**
కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని పీఏసీ సభ్యులు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రసాదం స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషంగా ఉండాలని, రైతులు పాడి పంటలతో కళకళలాడాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు బాస్కర్ల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్-సూపర్ జీఎస్టీ



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు,కర్నూలు పట్టణంలోని, సాయి మెగా హాస్పిటల్ లో అధినేత డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సూపర్ సిక్స్-సూపర్ జిఎస్టిపై జరిగిన అవగాహన సదస్సులో ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్-జి.నాగముని ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్లో ఉన్న పేషెంట్లకు, వారి సంరక్షకులకు, ప్రజలకు ఏపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్-జి.నాగముని, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, 19వ వార్డు ఇంచార్జ్ ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్ మండల కన్వీనర్ నాగిరెడ్డి, టిడిపి నాయకులు జిఎస్టిపైన అవగాహన కల్పించడం జరిగింది.

# వైసీపీ పచ్చి అవకాశవాదం ఖండనీయం

## - అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయంగా వాడుకోవడంపై తంగిరాల సౌమ్య ఘాటుగా

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 9: (రిపబ్లిక్ న్యూస్)**
రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జరిగిన ప్రమాదవశ దగ్ధం ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని ప్రభుత్వం విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. నందిగామ మున్సిపల్ పరిధిలో ని అనాసాగరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభి షేకం చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అంబేద్కర్ విగ్రహ దగ్ధాన్ని చిత్తూరు జిల్లా దేవళంపేట ఘటనతో అనుసంధానిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేశారు. ఇది చౌకబారు రాజకీయాల పరాకాష్ట," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఘటన వాస్తవంగా ఒక ప్రమాదవశాత్తు ప్రమాదమే అయినప్పటికీ, ఆయా ప్రాంతాల వైసీపీ నేతలు ఈ అవకాశాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం దురదృష్టకరం అని ఆమె అన్నారు. "విగ్రహం పక్కన ఉన్న పూరిపాకకు నిప్పు అంటుకుని, మంటలు విగ్రహానికి వ్యాపించాయి. దీనిని



పూర్తిగా తెలుసుకున్న గోవిందయ్య అనే వైసీపీ సర్పంచ్ కావాలనే టీడీపీపై నిందలు వేయడం అభ్యంతరకరం," అని తంగిరాల సౌమ్య విమర్శించారు.
"వైసీపీ తక్షణమే జాతికి క్షమాపణ చెప్పాలి. అంబేద్కర్ ఆశయాలను రాజకీయాలకు వాడుకుంటూ అవమానించడా న్ని ఇకపై సహించం. తెలుగు దేశం పార్టీ మాత్రం ఎప్పటికీ రాజ్యాంగానికి, అంబేద్కర్ ఆశయాలకు



కట్టుబడి ఉంటుంది," అని ఆమె స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణ కుమారి, ఎస్సీ సెల్ నేతలు, సమన్వయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసిగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభి షేకం నిర్వహించి, ఘనంగా నివాళులు అర్పించారు.

# మాడపాటి కిషోర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, అక్టోబర్ 9: (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో, బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మరియు డాక్యుమెంట్ రైటర్ మాడపాటి కృష్ణ కిషోర్ జన్మదినం సందర్భం గా ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మాజీ కౌన్సిలర్ శేషం ప్రసాద్, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ పాల్గొన్నారు.
అలాగే నాయకులు అవాల భవానీ ప్రసాద్, పొలంపల్లి బాలకోటి, పొన్నంగంటి శ్రీనివాసరావు, మేడూరి వెంకటాద్రి (బబ్లూ), దామెర్ల అంజనీ ప్రసాద్, షేక్ జానీ, రామిశెట్టి పండు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మాడపాటి కిషోర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు అండగా జనసేన పార్టీ!

## డిగ్రీ చదువుతున్న విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేసిన సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడకు చెందిన ఆటో డ్రైవర్ గగన్ కుమార్ కుమార్తె పొట్నూరి దేవిక డిగ్రీ ఫస్ట్ ఇయర్ లో %దీదీూా% చదువుచున్నారు. విద్యలో మెరుగైన ప్రగతికి ల్యాప్‌టాప్ అవసరమై, ఈ విషయాన్ని జనసేన పార్టీ నాయకులు పేటేటి నాంచారయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన నాంచారయ్య, విజయవాడ గురునానక్ కాలనీలోని జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో, సామినేని ఉదయభాను చేతుల



మీదుగా కొత్త ల్యాప్‌టాప్‌ను విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ: "పేద విద్యార్థులు చదువులో రాణించాలని, వారి లక్ష్యాలను సాధించాలన్న సంకల్పానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుంది. చదువులో మంచి ప్రగతి సాధించి, ఉన్నత స్థానాలకు ఎదగాలని దేవిక ని ఆశీర్వదిస్తున్నాం." అని తెలిపారు. ఇది జనసేన పార్టీ విద్యార్థుల పట్ల చూపుతున్న సానుభూతి, బాధ్యతను ప్రతిబింబించే సంఘటనగా నిలిచింది.

# కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట**
**అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మెల్యే రాజగోపాల్ వారి దంపతులు, సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ దంపతులు మరియు శ్రీరాం చిన్నబాబు దంపతులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చారు.
తిరుపతి జిల్లా %-% తిరుమలలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోవిశేష పూజా కార్యక్రమాలలో



పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబం, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారి ఆశీర్వచ నాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు జగ్గయ్యపేట పట్టణ 19వ వార్డు కౌన్సిలర్ నూకల సాంబ దంపతులు, మాధినేని వెంకట్రావు, లగడపాటి ప్రవీణ్, మాధినేని శివ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుపతి జిల్లా పద్మావతి గెస్ట్ హౌస్‌లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (%PAC%) రెండవ రోజు సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సమావేశం కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించబడింది. సమావేశంలో తిరుమల తిరుపతి దేవస్థానం (%ఋణ%) నిర్వహణపై సమీక్ష చేపట్టారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసర మైన చర్యలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ: "తిరుమల తిరుపతి దేవస్థానం దేశవ్యాప్తం గా కోటి మందికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోంది.




భక్తుల సౌకర్యం, సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజాధనం సక్రమ వినియోగం, పారదర్శక పరిపాలన ద్వారా అత్యుత్తమ



సేవలు అందించడమే మా లక్ష్యం. ఈ దిశగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమీక్షలు కొనసాగిస్తున్నాము" అని తెలిపారు.

# తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వికి మచిలీపట్నంలో జనసేన అభినందన సభ

**కృష్ణా జిల్లా మచిలీపట్నం అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమి తులైన పాలవలస యశస్వి కు మచిలీపట్నం లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా అభినందన సభనిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా DCMS చైర్మన్ బండి రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామినేని ఉదయభాను, పాలవలస యశస్వి కు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. విజయనగరం లో అడ్వకేట్‌గా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, జనసేన పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కార్యకర్త గా,




నాయకురాలిగా నిరంతరం పని చేసిన ఆమె, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గాబాధ్యతలు స్వీకరించడం హర్షణీయమని పేర్కొన్నారు. తూర్పు కాపు సమాజానికి




ఎదురవుతున్న సమస్యలను ఆమె ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ విగ్రహ ధ్వంసం ఘటనపై టీడీపీ నిరసన

## - విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఆందోళన

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి దహనం చేసిన ఘటనపై తెలుగుదేశం పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనను నిరసిస్తూ, విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

**నెట్టెం శ్రీ రఘురామ్ (టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి) వ్యాఖ్యలు:**
జగన్‌మోహన్ రెడ్డికి ఇప్పటికీ బుద్ధి రాలేదని, రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు విధ్వంసానికి గురి చేసిన పాలనకు ప్రజలు తగిన తీర్పు చెప్పారు అని పేర్కొన్నారు.
దేవలంపేట ఘటన వెనుక వైకాపా కుట్ర ఉందని, అంబేద్కర్ విగ్రహాన్ని తాము ధ్వంసం చేసినట్టుగా టీడీపీపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ఖండించారు.
వైసీపీ పాలనలో దళితులపై దౌర్జన్యాలు, కేసులు, కుట్రలు జరిగిన దారుణాల్ని గుర్తు చేశారు.
వైద్య కళాశాలలు పీపీపీ విధానంలో నిర్మించడం ప్రభుత్వ నిర్ణయం అని హైకోర్టు అభిప్రాయాన్ని ప్రస్తావించారు.




అభివృద్ధి మరియు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం సమపాళ్లలో నడిపిస్తుంటే, జగన్ రెడ్డి అసత్య ప్రచారాలకు దిగుతున్నారని విమర్శించారు.
శ్యావల దేవదత్ (ఆర్గానిక్ ప్రొడక్ట్స్ అథారిటీ చైర్మన్):
వైసీపీ నేతలు కోర్టులపై తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరమని అన్నారు. చంద్రబాబు నాయుడిపై గతంలో వలస ప్రచారాలు, తప్పుడు కేసులు పెట్టడం వంటి నీచ రాజకీయాలను గుర్తు చేశారు.

**సొంగా సంజయ్ వర్మ (ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా):**
విగ్రహ ధ్వంసం వైసీపీ రాజకీయ పేటెంట్ అని, అంబేద్కర్‌ను దుర్వినియోగం చేయడం ఆ పార్టీ కుసంపంకతనీ చెప్పారు.




ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం సాంకేతిక ఆధారాల తో నిజాన్ని బయటపెట్టిందని, వైకాపా సర్పంచ్ గోవిందయ్య దానిలో ప్రధాన పాత్ర వహించా డని వివరించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ఇతరులు:**
కార్పొరేషన్ డైరెక్టర్లు దొండపాటి విజయ్, శిరీషా గాంధి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమకొండ రవికుమార్, అన్నేపాక వెంకట దుర్గారావు, కొట్టేటి హనుమంతరావు, పరిశపోగు రాజేష్, కామా దేవరాజ్, బడుగు వెంకన్న, దేవరపల్లి ఆంజనేయులు, వరకుమార్, దాసరి జయరాజు, రుక్మిణి, బూదాల నందకుమారి, కొట్టేటి సరిత, పల్లెపోగు ప్రసాద్, జీవీ నరసింహరావు, నందిపాటి దేవానంద్, గేబ్రియల్, పరిశపోగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోగులూరు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన కోగంటి బాబు

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని మోగులూరు ఎత్తిపోతల పథకం పరిధిలో ఉన్న ఆయకట్టు గ్రామాల రైతుల తో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి బాబు భేటీ అయ్యారు. వేముల పల్లి గ్రామంలో నిర్వహించిన ఈ సమావేశంలో వేములపల్లి, ఎస్. అమరవరం, మోగులూరు, మున్నలూరు, బత్తినపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు. రైతులతో ఎత్తిపోతల పథకం యొక్క ప్రస్తుత పరిస్థితి, జరుగు తున్న మరమ్మతులు, నీటి సరఫరా అంశాలపై కోగంటి బాబు చర్చించారు. ఈ పథకం ద్వారా వేల ఎకరాల్లో సాగు జరుగుతుందని, కానీ ప్రస్తుతం పంటలకు సమయానికి నీరు అందుతున్నదా లేదా అన్న దానిపై పరిశీలన చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. మోగులూరు ఎత్తి పోతల పథకం మరమ్మతులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



# నందిగామ వద్ద "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఘనంగా



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 9: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గంలోని అనాసాగరం గ్రామంలో గురువారం నాడు "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
వారితో పాటు నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, సమన్వయ కమిటీ సభ్యులు మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామంలోని వ్యాపారస్తులను ప్రత్యక్షంగా కలుసుకొని, సూపర్ జీఎస్టీ పథకానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. వ్యాపారులకు అందుబాటులో ఉన్న పన్ను సౌకర్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పారదర్శక వ్యాపార విధానాలపై అవగాహన కల్పించారు. వ్యాపార రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చొరవలను ఆమె వివరించారు. "సాధారణ వ్యాపార వర్గానికి మేలు చేకూర్చేందుకు రూపొం దించిన ఈ విధానం, వ్యాపార రంగానికి ఊతమిస్తుంది. ప్రజల అభివృద్ధి, వ్యాపారుల అభ్యు న్నతికే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.

**మల్లాపూర్ అక్టోబర్ 10 ( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికలకు నేటినుండి జగిత్యాల జిల్లాలో నామినేషన్ జిల్లా ప్రక్రియ ప్రారంభం కాగా మొదటి విడతగా 10 జెడ్పిటిసి,108 ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.
జిల్లాలోని 10 జడ్పిటిసి స్థానాలకు, 108 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ఈరోజు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న తీరును కోరుట్ల, మెట్‌పల్లి,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ తో మాట్లాడుతూ జిల్లాలో జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు ఈ రోజు నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.





మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.
చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే నామినేషన్లు వేసుకోవాలని అభ్యర్థులను కోరారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్త వహించాలన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు.
అక్టోబర్ 9వ తేదీ నుండి 11వ తేది వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు అక్టోబర్ 23వ తేది న పోలింగ్, నవంబర్ 11 న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజా గౌడ్, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్, ఎంపీడీఓ లు ఎమ్మార్వో లు సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఎంపీపీ పీఠం వెంకటేష్ మహారాజ్ కే!!!

## ఏకగ్రీవం వైపు బషీరాబాద్ ఎంపీటీసి-2

**బషీరాబాద్ అక్టోబర్ 09(ప్రజా రిపబ్లిక్ )**బషీరాబాద్ మండలం ఒకప్పుడు మహారాజుల కంచుకోట.. వాళ్ళు ఏది చెప్తే అదే ఎవరు బరిలో ఉన్న ఇట్టే మెజార్టీ తో గెలుపు తథ్యం. ప్రస్తుతం కాంగ్రెస్, బీఆరెఎస్ రెండు పార్టీ ల నుండి రెడ్డి వర్గం వారు పోటీలో ఉండడం తో మహారాజుల కుటుంబం నుండి పోటీలో ఎవరు లేక పోవడం తో కార్యకర్తలు కాస్త మహారాజల నుండి రెడ్డి వర్గం కార్యకర్తలు గా మారిపోయారు. బషీరాబాద్ మండల్ ఎంపీపీ బీసీ కావడం తో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మహారాజుల కుటుంబం కి ఎంపీపీ పదవి ఇస్తున్నట్లు చెప్పడం తో కార్యకర్తల్లో ఉత్సాహం బంగ్లాకు లో మళ్ళీ జోష్ మొదలైంది. బషీరాబాద్ ఎంపీటీసీ-2 నుండి వెంకటేష్ మహారాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మహారాజుల కుటుంబం నుండి బరిలో ఉంటే బిఆరెఎస్ నుండి పోటీ లో బలమైన అభ్యర్థులు లేకపోవడం. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఇటీవల మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు తో భేటీ కావడం తో దాదాపుగా ఏకగ్రీవం వైపు అడుగులు పడినట్లు కనిపిస్తున్నాయి. బషీరాబాద్ మండలం లో మళ్ళీ మహారాజ్ ల కుటుంభం నుండి పోటీ లో ఉండడం తో బంగ్లా కు పునర్ వైభవం వచ్చిందని అని జోష్ లో కార్యకర్తలు సంతోషం లో ప్రజలు మునిగి తెలుతున్నారు



# బషీరాబాద్ సర్పంచ్ బరిలో సిద్ధార్థ్

## మహారాజుల సపోర్టు తో గెలుపు ఖాయం

**బషీరాబాద్ అక్టోబర్ 9 (ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మేజర్ గ్రామపంచాయతీ బీసీ కావడంతో మహారాజుల సన్నిహితుడు సుభాష్ మహారాజ్ తనయుడు సిద్ధార్థ్(సిద్దు) మదినే అధికార పార్టీ కాంగ్రెస్ సపోర్ట్ తో మహారాజుల బలంతో పోటీలో ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. యువ నాయకుడిగా అందరితో కలుపుగోలుగా మంచి పేరును సంపాదించుకొని ఉన్నటువంటి సిద్ధార్థ మదినే బరిలో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి బలమైన అభ్యర్థి లు బరిలో కనబడటం లేదని దీంతో సిద్ధార్థ బషీరాబాద్ సర్పంచ్ గా గెలుపు దిశలో ముందున్నట్టు ప్రజలు వాపోతున్నారు. బషీరాబాద్ మహారాజుల కంచుకోట మహారాజులకు బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉండడంతో మహారాజుల పేరు పైన అభ్యర్థిగా బరిలో ఎవరిని నిలబెట్టిన ఇట్టే గెలుస్తారని ప్రజల నమ్మకం. దీంతో మహారాజులకు సన్నిహితుడుగా తండ్రి అడుగుజాడలో యువకుల మధ్యలో పేరు సంపాదించుకున్న సిద్ధార్థ మదినే గెలవడం ఖాయమని బషీరాబాద్ ప్రజలు పేర్కొంటున్నారు. కొంతమంది మహారాజుల కార్యకర్తలు బషీరాబాద్ సర్పంచ్ సిద్ధార్థ అనే పోస్టులు ముందే పెట్టడం కూడా అందరిలో వైరల్ కావడం జరిగింది.



# వన్యప్రాణులకు హాని చేయడం చట్టరీత్యా నేరం

## -ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం.పరమేశులు.

**శ్రీశైలం మండలం, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):** వన్యప్రాణుల ను సంరక్షించడం ప్రజలందరి బాధ్యతని వన్యప్రాణులకు హాని కలిగించడం చట్టరీత్యా నేరమని శ్రీశైలం రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం పరమేశులు తెలిపారు. ఆత్మకూరు టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ జి.విగ్నేష్ అప్పావు ఆదేశాలతో , సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ భవిత కుమారి ఆధ్వర్యంలో పాత సున్నిపెంటలో తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో వై.చెన్నారెడ్డి అనే వ్యక్తి ఇంటిలో చిరుత పులి గోరు మరియు కణతి యొక్క కొమ్ము లభించాయి. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం. పరమేశులు మాట్లాడుతూ అటవీ వన్యప్రాన సంరక్షణ చట్టం ప్రకారం వన్యప్రానుల చర్మం,కొమ్ములు,గోర్లు,దంతాలు మొదలైనవి కలిగి ఉండటం తీవ్రమైన నేరం కిందకు పరిగణించబడుతుందని, ఒకవే ళ ఎవరివద్దైన వన్యప్రాణులకు సంబంధించిన చర్మం,కొమ్ములు, వంటివి ఉన్నచో ఫారెస్ట్ అధికారులకు స్వాధీనం చేయాలని అలా కాని పక్షంలో అటవీ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేసి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది ప్రణీత భయి మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త రహిత కుప్పం వైపు మరో అడుగు

**కుప్పం పట్టణం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు చెత్త రహిత సమాజ స్థాపనలో భాగంగా కుప్పం పురపాలక సంఘం ఆధ్వర్యంలో టాటా సంస్థ సహకారంతో చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమం కొనసాగుతోంది. పట్టణంలోని ఫిషర్ మెన్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు చెత్త వర్గీకరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొడి చెత్తను ప్రజల నుండి సేకరించి, దాని విలువకు తగ్గట్లు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్వీనర్, బెస్త కుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, స్థానిక యూనిట్ ఇన్చార్జి డీకేపల్లి మణి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్, బూత్ ఇన్చార్జి ప్రకాష్, కౌన్సిలర్ అభ్యర్థి రవి తదితరులు పాల్గొన్నారు.ప్రజల్లో చెత్తను వేరు చేసి ఇవ్వాలన్న చైతన్యం పెరుగుతోందని, ఈ కార్యక్రమాలు పట్టణాన్ని స్వచ్ఛంగా, అందంగా మార్చడంలో మైలురాయిగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు.



## వాలేశ్వర స్వామి ఆలయంను పర్యవేక్షించిన

# ఎండోమెంట్స్ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 9**
రామసముద్రం మండలం చెంబకూరు పంచాయతీ పరిధిలోని బల్లసముద్రం గ్రామంలో ఉన్న వాలేశ్వర స్వామి దేవాలయంను ఈ రోజు ఎండోమెంట్స్ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి మరియు ఆలయ పూజారి సమక్షంలో సందర్శించడం జరిగింది. ఆలయానికి వచ్చే భక్తులకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను మరియు ఆలయ పరిసరాల పరిస్థితిని పరిశీలించాను.ఇటీవలి కురుస్తున్న వర్షాల కారణంగా ఆలయానికి వెళ్లే ఆరు కిలోమీటర్ల మట్టి రోడ్డు దెబ్బతినీ మరియు వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. భక్తులు నడిచి మాత్రమే కొండపై ఉన్న ఆలయానికి చేరుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల పరిస్థితి మరియు విద్యుత్ సరఫరా సమస్యలను కూడా పరిశీలించాను.తగిన చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్స్ ఈవో గారికి సూచించాను.అధికారులతో పాటు ఎస్సై డి రమేష్ బాబు,ఆలయ అర్చకులు పరిశీలించారు.





# 63వ డివిజన్ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలోని 63వ డివిజన్, రాజీవ్ నగర్ సెంటర్‌లో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిసిన సందర్భం గా, అక్టోబర్ 9వ తేదీన మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథి గా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు విచ్చేసి, స్వయంగా అమ్మవారి అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ "%-%"ఈ ఏడాది దసరా ఉత్సవాలు విజయవాడ నగరమంతా అంగరంగ వైభవం గా నిర్వహించబడినట్లు" తెలిపారు. "విజయవాడ ఉత్సవ్ పేరుతో జరిగిన కార్యక్రమాలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులను ఆకట్టుకున్నాయి," అని అన్నారు.అలాగే, నగరంలో ని వివిధ ప్రాంతాల్లో నవరాత్రి ఉత్సవాల ను పార్టీ నాయకులు, భక్తులు ఉత్సాహంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతీ ప్రాంతంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నదన్నారు.63వ డివిజన్ ఆలయ కమిటీ మరియు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ అన్నదాన కార్యక్రమం లో సుమారు 15 వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించబడినట్టు తెలిపారు.





ఈ ఏడాది దసరా సందర్భంగా దాదాపు 20 లక్షల మంది భక్తులు ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారుల సమన్వయంతో ఉత్సవాలు ఎటువంటి ఆటంకం లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

## : కలెక్టర్ డా.జి.లక్ష్మీశ - రెడ్ క్రాస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ వాలంటీర్లు అందించిన సేవలు ఎంతో ప్రశంసనీయం అని కొనియాడారు. స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన వాలంటీర్ల అభినందన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వృద్ధులు, దివ్యాంగులకు సహాయం చేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర వహించారు. లక్షలాది భక్తులు పాల్గొన్నా, 11 రోజులపాటు వాలంటీర్లు నిరంతరం సేవలందించడం శ్లాఘనీయం. ఉత్సవాల విజయవంతానికి రెడ్ క్రాస్ వాలంటీర్ల సహకారం ఎనలేనిది."ఈ సందర్భంగా ఉత్తమ సేవ అందించిన వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే భవిష్యత్ లో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. డా.జి.సమరం (చైర్మన్, రెడ్ క్రాస్ - ఎన్టీఆర్ జిల్లా) "డా.లక్ష్మీశ మార్గదర్శక త్వంలో



జిల్లా వ్యాప్తంగా మంచి సేవలందించ గలిగాం. ప్రతి రోజు మూడు షిఫ్ట్‌ల్లో 60 మంది విద్యార్థులు సేవలందించారు. కేబీఎన్, సిద్ధార్థ, పొట్టి శ్రీరాములు కళాశాల యూత్ రెడ్ క్రాస్ విద్యార్థులు పాల్గొన్నారు."రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాటకం వంటి కార్యక్రమాల్లో కూడా రెడ్ క్రాస్ సభ్యులు భాగస్వామ్యం ఉందని తెలిపారు. డా.వెలగా జోషి (వైస్ చైర్మన్, రెడ్ క్రాస్ - ఎన్టీఆర్ జిల్లా) "నదులు, కాలువల శుభ్రత కోసం 'వందే కృష్ణం' అనే కార్యక్రమం త్వరలో ప్రారంభించ నున్నాం. వరద



సమయంలో సేవలందించడమే కాకుండా ఏ4 కార్యక్రమంలో భాగస్వాములం య్యాం. ఇప్పటివరకు సుమారు 270 మందికి కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ఆటోలు అందజేశాం."
ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారు:
ఇ.చిట్టిబాబు (రెడ్ క్రాస్ కార్యదర్శి %-% ఎన్టీఆర్ జిల్లా) కేబీఎన్, సిద్ధార్థ ఫార్మసీ, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు %ద% సమన్వయకర్తలు

# విద్యార్థుల క్రీడా ప్రతిభకు వేదికగా MK బేగ్ మునిసిపల్ హైస్కూల్ క్రీడా పోటీలు

## ఎమ్మెల్యే బొండా ఉమా ముఖ్య అతిథిగా పాల్గొనడం విశేషం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, వారి లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలన్న లక్ష్యంతో, గత రెండు రోజులుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సింగ్‌నగర్ ప్రాంతంలో %వీఖ% బేగ్ మునిసిపల్ హైస్కూల్ ప్రాంగణంలో మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి.ఈ పోటీలలో ప్రభుత్వ, ప్రైవేట్, మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాల ల నుంచి 250కి పైగా విద్యార్థు లు పాల్గొన్నారు. మొత్తం 7 రకాల క్రీడలలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడలు విద్యార్థుల శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా లాంఛనంగా ప్రారంభించారు. బొండా ఉమా ప్రసంగం: "క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసానికి కీలకమవుతాయి. ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోంది." "నేటి బాలలే రేపటి పౌరులు. చిన్నతనం నుంచే క్రీడలలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారు. క్రీడలు ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయి. జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి దోహదపడతాయి."విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి, అక్కడి నుంచి రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశాన్ని కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన %వీఖ% బేగ్ మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మైనం హుస్సేన్ హోస్ట్‌గా వ్యవహరించారు.
పలువురు ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మరక శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రాజాన బంగారు నాయుడు, ప్రధాన కార్యదర్శి బుదాల సురేష్ తదితరులు హాజరయ్యారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాడుదాం

## కోటి సంతకాల సేకరణ చేపడతాం - డాక్టర్ కావాలన్న కలను చంద్రబాబు చిదిమేస్తున్నాడు

## ప్రభుత్వం మెడలు వంచి తీరుతాం -జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం ఎడ్యుకేషన్, అక్టోబర్ 09,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో ప్రైవేట్‌పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యాలయంలో అనంత పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించే బాధ్యత ప్రతిపక్షాలకు ఉంటుంది. అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి సంపద సృష్టి ఏమోగానీ టీడీపీ కూటమి భాగస్వామ్య పార్టీలకు చంద్రబాబు ఆదాయం సమకూరుస్తున్నాడన్నారు. కోట్లు విలువైన భూములను తన వాళ్లకు కారుచౌకగా కట్టబెడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక 16 నెలల్లో ఏకంగా రూ.2 లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ డబ్బులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. డాక్టర్ కావాలని కోటి ఆశలు పెట్టుకున్న విద్యార్థులను చంద్రబాబు మోసం చేస్తున్నాడు. వారి డాక్టర్ కలను చంద్రబాబు చిదిమేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీబీఎస్ చదువుకోవాలంటే ఈ రోజుల్లో కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో రూ.1.50 కోట్లు అవుతోంది. అదనంగా డొనేషన్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణాలకు డబ్బులు ఖర్చు పెట్టలేమని కోర్టులకు సైతం తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంతకన్నా సిగ్గుచేటు ఉంటుందా.. 10 మెడికల్ కలాశాలలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేరా.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో సంక్షేమంతో పాటు విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారన్నారు. సామాన్యులకు వైద్యాన్ని అందుబాటులోకి తేవడం కోసం విప్లవాత్మక మార్పులు



తెచ్చారు. విద్య, వైద్యం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటే సామాన్యులకు మంచి జరుగుతందని అనేక సంస్కరణ తెచ్చారన్నారు. రాష్ట్రంలో 2019 వరకు కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు.. అందులో 2150 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వైద్య విద్యను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేద విద్యార్థులకు చేరువ చేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉండడంతో పాటు బోధనాస్పత్రులు అందుబాటులోకి తెచ్చి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని వైఎస్ జగన్ ఆలోచన చేశారు. రూ.8 వేల కోట్లకు పైగా నిధులతో 17 కొత్త కళాశాలల నిర్మాణానికి జగన్ శ్రీకారం చుట్టారు. స్థలాలు కూడా కేటాయించి పనులు చేపట్టారు. 2023 %-%2024 నాటికి విజయనగరం, ఏలూరు, రాజమహేంద్ర వరం, నంద్యాల, మచిలీపట్నంలో ప్రభుత్వ కళాశాలలు పూర్తి చేసి తరగతులు కూడా ప్రారంభించడంతో 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పాడేరు, పులివెందుల మెడికల్ కాలేజీలను ప్రారంభించడానికి చంద్రబాబు రాకముందే కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి కూడా వచ్చింది. పులివెందుల మెడికల్ కాలేజీకి 50 మెడికల్ సీట్లు మంజూరైతే మాకొద్దంటూ చంద్రబాబు ఎన్ఎంసీకి లేఖ రాయించారు. దేశంలో ఎవరైనా మెడికల్ సీట్లు వస్తే వద్దని లేఖ రాస్తారా? బహుశా చరిత్రలో అలా లేఖ రాసిన మొట్టమొదటి ముఖ్యమంత్ర చంద్రబాబే..!రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం వైసీపీ హయాంలోనే రూ.3 వేల కోట్లు ఖర్చు చేశాం. దశలవారీగా మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేక పీపీపీ మోడల్ పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. విలువైన భూములను తనకు కావాల్సిన వాళ్లకు, బినామీలకు కట్టబెట్టి హస్తగతం చేసుకోవడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. పీపీపీ అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ కాదు.. ప్రజాధనాన్ని పీల్చిపిప్పి చేసి పిండుకోవడమే అనేది చంద్రబాబు విధానం. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు. రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేని వాళ్లు అమరావతిలో లక్ష కోట్లు ఖర్చు చేస్తారా? వైద్య కళాశాలల ప్రైవేటీకణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో పోరుబాటు చేపడుతున్నాం.

మేధావులు, వామక్షాలు, విద్యార్థులు, ప్రజలు ఈ పోరుబాటలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేసి గవర్నర్‌కు అందజేస్తాం. గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తాం. అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో, వార్డులు, డివిజన్లలో రచ్చబండ చేపడతాం. ప్రభుత్వాన్ని మెడలు వంచి నిర్ణయం మార్చుకునే వరకు పోరాటం చేస్తాం. చివరగా చంద్ర బాబుకు ఒక హెచ్చరిక జారీ చేస్తున్నాం. ఇప్పటికైనా చంద్రబాబు పీపీపీని పక్కన పెట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం.

# గుత్తి బాలికల పాఠశాలను సందర్శించిన ఆస్ట్రేలియా వ్యాప్టెక్ వైస్ ప్రెసిడెంట్.

**గుత్తి అక్టోబర్ 9( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి బాలికల ఉన్నత పాఠశాలను గురువారం ఆస్ట్రేలియా నుంచి వ్యాప్టెక్ వైస్ ప్రెసిడెంట్ న్యూబోర్న్ డీన్ సందర్శించడం జరిగింది. గతంలో వ్యాప్టెక్ కంపెనీ వాళ్లు ఈ పాఠశాలకు 50 కంప్యూటర్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ ను కూడా సందర్శించడం జరిగింది. ముందుగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, ఉపాధ్యాయులు రాధిక,రాజేశ్వరి,పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కంప్యూటర్ వినియోగం గురించి పిల్లలు చేత వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకొని పిల్లలు చెప్పినటువంటి సమాధానాలతో చాలా సంతోషించారు. వారి యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడం అంతేకాకుండా విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణ కోసం ఎంతకానో సహకరిస్తామని చెప్పారు,





బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులందరూ కంప్యూటర్స్ ఇవ్వడం వల్ల మేము చాలా కొత్త విషయాలు నేర్చుకుంటున్నాము అంతేకాకుండా ఇది మా భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని చెప్పడం, ఫైల్స్ తయారు చేయడం వాటిని ,సేవ్ చేసుకోవడము ,అప్లోడ్ చేయడము అనే విషయాలన్నీ నేర్చుకున్నామని చెప్పడం జరిగింది. కంప్యూటర్ వినియోగిస్తున్న విధానాన్ని చూసి ఎంతగానో న్యూబోర్న్ డీన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రజినీష్ ఫ్రైట్ సర్వీస్ లీడర్ ఇండియా,రాజీవ్ కాంబోజ్ ,గుత్తి ప్రధానోపాధ్యాయులు సుంకన్న, వ్యాప్టెక్ కంపెనీ ప్రతినిధులు ఉపాధ్యాయులు రాధిక ,రాజేశ్వరి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి పంటలు పండిస్తున్న బనవాసి నాగేష్



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 9,(రిపబ్లిక్ న్యూస్):** మండలంపరిధిలో బనవాసి గ్రామంలో నగేష్ అనే రైతు తను సొంత పొలం లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు పి ఎం డి ఎస్ 30 రకాల నవధాన్యాల విత్తనాలు పొలములో వెదజల్లడం జరిగింది 40 రోజుల తర్వాత. ఈ పంటను భూమి లో కలియ దున్నడం జరిగింది. ఇలా చేయడం వలన భూమి సారవంతం అవుతుంది. వరి నారు వేసేటపుడు బీజామృతంతో నార శుద్ధి చేసుకుని వరి నాటు వేయడం జరిగింది. ఇలా చేసుకోవడం వల్ల భూమి నుంచి సంక్రమించే తెగులను నివారించవచ్చు నాటు వేసిన 15 రోజుల నుండి జీవామృతం తయారుచేసుకుని వరి పొలంలో పారించడం మరియు స్ప్రే చేయడం వలన భూముల్లో ఉండే సూక్ష్మజీవులు ఎక్కువ అభివృద్ధి చెంది భూమిలో వానపాములు ఏర్పడతాయి మొక్కలుఎదుగుదల జరుగుతుంది ఇలా చేసుకోవడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉంటుంది ఇలా పండించిన పంటలు తినడం వలన మన





ఆరోగ్యం బాగుంటుంది , మామిడి సపోటా జామ వాటర్ యాపిల్ ఆరెంజ్ సీతాఫలం తినడం వలన కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉంటారు ఎలాంటి రోగాలు కూడా రావు వరి గట్ల పైన నిమ్మ చెట్లు, మునగ ఈ మొక్కలు గట్లపై నాటడం జరిగింది వంగ టమోటా, మిరప,స్వర,కాకర, అనుములు, అలసంద,బీరా, బంతి, ఆముదము, వేయడం మనము కూడా ఆరోగ్యం గా ఉంటుందని దోహాదా పడుతుందనిఅదేని డివిజన్ మాస్టర్ ట్రైనర్ యం నాగే ష్ రైతులకు తెలియజేసారు

# కుప్పంలో ఉచిత రక్తపరీక్షా శిబిరం - ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్అక్టోబర్ 9:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని భవ్య ఆరోగ్య సంస్థ సహకారంతో కుప్పం పట్టణంలో ఉచిత రక్తపరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నాయి. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, కెపిఎం డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఈ శిబిరాన్ని ప్రారంభించి, ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించే దిశగా ముందడుగు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలో రక్తపరీక్షా శిబిరం నిర్వహించబడింది. వైద్య శాఖ సిబ్బంది ప్రజలకు రక్తపరీక్షలు నిర్వహించి, నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి 11వ క్లస్టర్ ఇంచార్జి





కన్నన్, బెస్త కుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి ఒక్కరూ సమయానుసారం వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్థానిక యూనిట్ ఇన్చార్జి దీపపల్లి మణి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్, కౌన్సిలర్ అభ్యర్థి రవి, లోకనాథ్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వైద్య సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# సింగిల్ విండోలో విరివిగా రుణాలు

## : పగడాల హరిప్రసాద్

**చౌడేపల్లి అక్టోబర్ 09 రిపబ్లిక్ న్యూస్** సింగిల్ విండో ద్వారా రైతులకు విరివిగా రుణాలు అందిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ పగడాల హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో రైతుకు రుణానికి సంబంధించిన చెక్కును అందించారు ఇప్పటివరకు సింగిల్ విండో ద్వారా



రూ 45 లక్షల వరకు రుణాలు అందించామని ఆయన అన్నారు.స్వల్ప దీర్ఘకాలిక రుణాలపై తక్కువ శాతం వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. రూ 2లక్షల నుంచి 5 లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు.సహకార సంఘాల ద్వారా 2015 మార్చి 31 తేదీలోపు పంపిణీ కాబడి నేటికి వాయిదా మీరి ఎన్ పి ఏలుగా మారి నిల్వ ఉన్న స్వల్పకాలిక రుణాలకు ఓటీఎస్ పథకము ప్రవేశపెట్టారన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక రుణ బకాయిలను చెల్లించినచో కంతులపై పూర్తిగా అపరాధ వడ్డీ కంతులపై వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గృహ రుణాలు సైతం అందిస్తామన్నారు. సింగిల్ విండో ద్వారా మరిన్ని రుణాలు అందిస్తున్నట్లు సమాచారం కోసం స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ మేరకు చెక్కును రైతుకు అందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో మునిరాజా, రైతులు, పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై చెప్పు విసరడం అప్రజాస్వామ్యం

## చౌడేపల్లి బస్టాండ్ నందు ధర్నా





**చౌడేపల్లి అక్టోబర్ 9 రిపబ్లిక్ న్యూస్** సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై చెప్పు విసరడం అప్రజాస్వామికమని సిఐటియు కుల వివక్ష పోరాట సంగం నాయకులు డాక్టర్ చంద్ర వాసులు అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి గొగోయ్ పై న్యాయవాది రవి కిషోర్ చెప్పు విసిరినందుకు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు ధర్నా ర్యాలీ రెవిన్యూ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకే రక్షణ కరువైందని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని వారు అభివర్ణించారు. న్యాయవాదిని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరప్ప ,శేఖర్ ,శ్రీరాములు, కృష్ణమూర్తి ,పాదలపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాత్రూంలో పడి విద్యార్థికి తీవ్ర గాయాలు



**చౌడేపల్లి అక్టోబర్ 9 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం లోని దుర్గసముద్రం పంచాయతీ బుటకపల్లిలో గురువారం ఆడుకుంటూ బాత్రూంలో పడ్డ మూడవ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. చౌడేపల్లి ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు.. బుటకపల్లిలో ఓ ఆలయం సమీపన ప్రత్యేక పూజలు జరుగుతుండగా విద్యార్థి ప్రదీప్(10) ప్రాథమిక పాఠశాలలో ఆడుకుంటూ గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడడంతో అప్పటికే పగిలి ఉన్న టైల్స్ కడుపులో గుచ్చుకుని పేగులు బయటకు వచ్చాయని తెలిపారు. బాధితుడిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అక్కడ నుంచి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ నాగేశ్వరరావు చెప్పారు.ఱ

# స్వచ్ఛ కార్యాలయంగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న కుప్పం కడ కార్యాలయం

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం (కడ) "స్వచ్ఛ కార్యాలయంగా" గుర్తింపు పొంది రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కుప్పం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్



వికాస్ మర్మత్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం కుప్పం కడ కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశాలను అనుసరించి కడ కార్యాలయం సమర్థంగా పనిచేస్తోందని అన్నారు. వికాస్ మర్మత్ కడ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కుప్పం పట్టణం మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, పలు వినూత్న ప్రణాళికలను రూపొందించారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యాలయ శుభ్రత, పారదర్శక నిర్వహణ, ప్రజాసేవల నాణ్యతలో కుప్పం కడ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, మైనార్టీ నేత ఫైరోజ్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి, కడ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రాంత అభివృద్ధికి కడ కార్యాలయం చేస్తున్న కృషిని గుర్తించి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అవార్డుతో గౌరవించడం గర్వకారణమని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

# నరాల జయ చంద్రా రెడ్డి మృతికి కళారాధన నివాళి

## నంద్యాల సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ గా నంద్యాల పట్టణానికి విశిష్ట సేవలు.

### సాంస్కృతిక, కళా రంగాలను విశేషంగా ప్రోత్సహించిన జయ చంద్రారెడ్డి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 9,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలు అందించిన నరాల జయ చంద్రారెడ్డి బుధవారం హైదరాబాదులో మృతికి కళారాధన నంద్యాల సాంస్కృతిక సంస్థ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల సిటీ కేబుల్ కు అనేక సంవత్సరాలు మేనేజింగ్ డైరెక్టర్ గా జయ చంద్రా రెడ్డి నంద్యాల పట్టణంలో కేబుల్ టీవీ ప్రసారాలు విస్తృత కావడంలో విశేషంగా సేవలు అందించారని గుర్తు చేశారు. దసరా ,సంక్రాంతి పండుగల సందర్భంలో కేబుల్ టీవీ ఆధ్వర్యంలో, కేబుల్ టీవీ ఆపరేటర్ల సంఘం సహకారంతో కళారాధన నిర్వహణలో అనేక సంవత్సరాలు ముగ్గులు, దసరా శక్తి వేషాలు, మహిళలకు ప్రత్యేకమైన శిరోజాలంకరణ, మెహందీ, పుష్పాలంకరణ, వంటల పోటీలు, యువతకు శాస్త్రీయ ఆధునిక నృత్య పోటీలు నిర్వహించి సాంస్కృతిక కళారంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు.దసరా శక్తి వేషాలను నంద్యాలలో పునరుద్ధరించి అనేక సంవత్సరాలు నిర్వహించారని, ఇటీవల దసరాకు ముందు కూడా హైదరాబాదులో అనారోగ్యంతో ఉన్న సమయంలో కూడా దసరా శక్తి వేషాల పోటీల గురించి ఆసక్తి కనపరిచారని తెలిపారు. వ్యక్తిగతంగా కూడా మంచి అనుబంధం ఉన్న వ్యక్తి మృతి తీవ్ర విచారాన్ని కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కళారాధన తరపున ప్రార్థిస్తున్నామని అన్నారు.

### జర్నలిస్టులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి...

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 9,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లా కేంద్రంలో పత్రికారులపై నమోదైన అక్రమ కేసులు ఎత్తివేయాలని జర్నలిస్టుల సేచ్ఛను కాపాడాలని నంద్యాల జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏఎస్పి యుగంధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్భయంగా వార్తలు రాసే విలేకరులపై అక్రమ కేసులు బనాయించి మీడియాను అనచివేయాలని చూడం తగదని వారు హెచ్చరించారు.

# నంద్యాల జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా కొల్ల బత్తుల కార్తీక్.

### ప్రస్తుత జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీగా బదిలీ.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా కొల్లాబత్తుల కార్తీక్ నియమితులయ్యారు. ప్రస్తుత నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సి.విష్ణు చరణ్ సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం రానున్న నూతన జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ 2020 ఏపీ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి,ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై నంద్యాల జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా నియమితులయ్యారు.

# వైద్యుల సాహస సైకిల్ యాత్ర అభినందనీయం

**-నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి. -క్యాన్సర్ పై అవగాహనా వైద్యుల సాహస సైకిల్ యాత్రకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘన స్వాగతం.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 9,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్, బోన్ క్యాన్సర్ నివారణకు ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం కలిగించేందుకు యువ వైద్యుల సాహస ప్రయత్నం గొప్పదని, అందులో ఐదు మంది యువ మహిళా కూడా సైకిల్ తొక్కుతూ పాల్గొనడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి ( కాశీ ) నుంచి తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వరకు 15 మంది యువ వైద్యులు, అందులో 5 మంది యువ మహిళా వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేస్తూ బోన్ క్యాన్సర్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం కర్నూలు నగరంకు చేరుకున్నారు.నేటికీ సుమారు 3 వేల కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ కర్నూలు టోల్ ఫ్లాజా వద్దకు చేరుకోగానే నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సాహస వైద్య బృందంకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బి పి, షుగర్ కన్నా క్యాన్సర్ వ్యాధి ప్రజలను పీడిస్తుందని, కర్నూలు జిల్లాలో అత్యధిక క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు ఉండడం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి కుటుంబంలో ఒకరు క్యాన్సర్ జబ్బుతో భాద పడుతున్నారని, కలుషిత ఆహారం, వాతావరణంలో మార్పుల వల్ల క్యాన్సర్ జబ్బులు వస్తున్నాయని, ముందు శరీరంను పరీక్షించి వ్యాధి లక్ష్యణాలు కనబడితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. కాన్సర్, బోన్ క్యాన్సర్ వ్యాధి నుంచి ప్రజలు మీకు మీరే కాపాడుకోవాలని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని, ముందుగా గుర్తిస్తే వ్యాధి పెరగకుండా అదుపు చేసుకోవచ్చని, వ్యాధిని నివారించుకోవచ్చని, దేశ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేయడం గొప్ప విషయం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాహస సైకిల్ యాత్ర చేస్తున్న 15 మంది వైద్య బృందం, వారి సహాయకులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలులోని ఆమె ఇంట్లో గురువారం రాత్రి బస ఏర్పాటు చేశారు.కర్నూలు టోల్ ఫ్లాజా వద్ద వైద్య బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో పాటు కర్నూలు డీ ఎస్ పి మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి, వేముల శ్రీధర్ శెట్టి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, నాగభూషణం, గణేష్, కిషోర్ తదితరులు స్వాగతం పలికి కన్యాకుమారి వరకు మీ సాహస యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి వరకు వారి వెంట వచ్చారు.

# మైనారిటీ యువతకు ఖతార్ లో ఉద్యోగ అవకాశాలు

### 13న విజయవాడలో ఎంపిక ఇంటర్వ్యూ లు

### నిరుద్యోగ మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఖతార్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పించడంలో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీ ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఓఎంసిఏపీ)ద్వారా ఖతార్ దేశంలోని దోహా ప్రాంతంలో హోమ్ కేర్ నర్స్ (రిజిస్టర్డ్ నర్స్) ఉద్యోగాల కొరకు అర్హులైన అభ్యర్ధుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు.అర్హులైన మైనారిటీ వర్గాల యువతీ యువకులు ఈ క్రింద తెలపబడిన రిజిస్ట్రేషన్ లింక్ (%http://naipunyam.ap.gov.in%/) ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.హోమ్ కేర్ నర్స్ ఉద్యోగానికి దరఖాస్తు చేసే యువతీ యువకుల వయస్సు 21 నుంచి 40 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. బి.ఎస్సీ లేదా జి.ఎన్.యమ్ నర్సింగ్ విద్యార్హత ఉండి, అనుభవం కూడా ఉండాలన్నారు.ఎంపికైన వారికి నెలకు జీతము సుమారు రూ.1.20 లక్షలును ఆదాయపు పన్నును మినహాయించి పొందవచ్చునని, ఉచిత వసతి,రవాణా సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా నమోదును ఈనెల 12వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను 13 వ తేదీ నిర్వహించడం జరుగుతుందని,రిజిస్ట్రేషన్ చేసుకోలేక పోయినవారు అదే రోజు ఉదయ%శీ% 10గంటలకు ఓ ఎం సి ఏ పి కార్యాలయం, గవర్నమెంట్ ఐ.టి.ఐ. కాంపస్, రమేష్ ఆసుపత్రి రోడ్డు, విజయవాడ -520008 నందు జరిగే ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావచ్చునని మంత్రి ఫరూక్ తెలిపారు.కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ వర్గాల అభివృద్ధికి అందించబడుతున్న ఈ అవకాశాన్ని బి.ఎస్సీ/నర్సింగ్ అర్హత కలిగిన మైనారిటీ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం 9988853335,8712655686, 8790118349,8790117279,ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించడం ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధిస్తాం

### రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేస్తాం -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సంబంధిత శాఖాధికారులు పరస్పర సమన్వయంతో సమగ్ర ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆమె ఆదేశించారు.గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆధ్వర్యంలో ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లతో సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్ అప్‌లోడ్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ విభాగం యొక్క మూడు అంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధుల నివారణ, మందుల పంపిణీ, ఆసుపత్రుల్లో పారిశుధ్యం, రోగ నిర్ధారణ సేవలు, కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీలు, రైస్ మిల్లుల ట్యాగింగ్, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పీఎంఏజివై) పురోగతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తాల చెల్లింపులు, ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పారవేత, పెన్షన్ పునఃమూల్యాంకనం వంటి పలు అంశాలపై సమీక్ష చేపట్టారు. నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ప్రజాభిప్రాయ సేకరణ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యంగా పరిగణిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించి మెరుగైన శాతం సాధించడమే లక్ష్యమని తెలిపారు. ఇటీవల తాను బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో ఉన్న మద్దిలేటి స్వామి ఆలయాన్ని సందర్శించారని, ఆలయంలో ప్రాకారం, గోపురం, మరుగుదొడ్లు నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఆలయంలో ప్రసాద నాణ్యతను పరిశీలించి ప్రతిరోజూ తాజాగా ప్రసాదం తయారు చేసేలా ఆలయ నిర్వాహకులకు సూచనలు ఇచ్చినట్లు ప్రధాన కార్యదర్శికి వివరించారు. రెవెన్యూ అంశాలపైనా జిల్లా పరిపాలన ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 25 వేల జాయింట్ ఎల్పిఎంలు పరిష్కరించబడ్డాయని, పెండింగులో ఉన్నవాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భూ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి, భూసంబంధిత వివాదాల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు సి.ఎస్. మాట్లాడుతూ ప్రజా సేవలు గ్రామ, వార్డు స్థాయిల్లో సమర్థవంతంగా అమలవ్వాలనే దిశగా అధికారులు కృషి చేయాలని, ప్రజల విశ్వాసం పొందడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సూచించారు.

# కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9)**గురువారం రాత్రి కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ భోజనం బాగుందా, రుచిగా వండుతున్నారా, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు.. బాగుందని భోజనం చేస్తున్న వారు సమాధానం ఇచ్చారు..ఆ సందర్భంగా వండిన పదార్థాలను పరిశీలించారు.. భోజనం నాణ్యతగా ఉండాలని, రుచితో పాటు శుచిగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సరైన సమయానికి అన్న క్యాంటీన్ తెరవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

# ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9)** అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు టోల్గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్ కి సంబంధించిన ఏర్పాట్ల పురోగతి గురించి ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఆరా తీశారు. ఆర్ అండ్ బి ఎస్ఈ స్పందిస్తూ ప్రధాన మంత్రి కొరకు 3 హెలిప్యాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతోందని, గ్రావెల్ వేశామని, మెటల్ లేయర్, బిటి లేయర్ వేయాల్సి ఉందని, దీనిని వేగవంతంగా పూర్తి చేస్తామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎస్ఈ పేర్కొన్నారు. 11 పార్కింగ్ ప్రదేశాల్లో మొక్కలు తొలిగించే పనులు, లెవెలింగ్ పనులు పూర్తి చేశారని, ఇంటర్నల్ రోడ్స్ 11 వ తేదీ నాటికి పూర్తి చేయాలని వేయాలని కలెక్టర్ పార్కింగ్ ఇంచార్జి లు గా ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ , పంచాయతి రాజ్ ఎస్ఈ, హౌసింగ్ పిడి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ లను ఆదేశించారు. పారిశుధ్యం పనులు బాగా జరగాలని, 11 వ తేది నుండి రాత్రి కూడా షిఫ్ట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. 16 వ తేదీన ప్రతి పార్కింగ్ ప్రదేశంలో 3 ట్రాక్టర్ లను పెట్టీ నార్మ్స్ ప్రకారం శానిటేషన్ సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీపీఓ ను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది యూనిఫాం లు వేసుకునే విధంగా చూసుకోవాలన్నారు. రోడ్డు పై ఉన్న డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ పనులు చేయించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. బస్సులో ప్రజలకు భోజనాలు అందించడంతో పాటు త్రాగు నీరు బాటిల్ లను కూడా ప్రజలకు అందచేయాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఒకొకరికి 3 లీటర్ లు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. నన్నూరు టోల్ ప్లాజా దగర నుండి 8 అప్రోచ్ రోడ్ల దగర పాయింట్ లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు మజ్జిగ, త్రాగు నీరు అందచేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# భారతదేశ పార్లమెంట్ గుండెల మీద మట్టి పాదాలను మోపిన ఘనుడు మాన్యశ్రీ కాన్షిరాం

## బహుజన జాతుల దిక్సూచి మాన్యశ్రీ కాన్షీరామ్ - BSP ఇంచార్జ్ వసంతపల్లి సురేష్





**పుంగనూరు ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్**

ఓట్లు మావి సీట్లు– మీవా!!ఇకపై చెల్లదు–ఇకపై సాగదు !! అంటూ 90వ దశకంలో దేశ రాజకీయాలలో పెను భూకంపం సృష్టించి బహుజన జాతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలను ఏకం చేసి రాజ్యాధికారం వైపుగా అడుగులు వేయించిన గొప్ప సామాజిక, రాజకీయ శాస్త్రవేత్త మాన్యశ్రీ కాన్షీరామ్ అని %BSP% ఇంచార్జ్ వసంతపల్లి సురేష్బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షీరామ్ గారి 19వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన ఈరోజు స్థానిక పుంగనూరు నడిబొడ్డున అంబేద్కర్ సెంటర్లో, ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఇప్పటివరకు వచ్చిన, పుట్టిన నాయకులు వారి యొక్క ఆస్తులను పెంచుకోవడానికి, వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి, వారసత్వంగా అధికారాన్ని ఇవ్వడానికి లేక బడుగు బలహీన వర్గాలను ఆర్థిక, సామాజిక ,రాజకీయ ఎదుగుదల లేకుండా కేవలం పథకాల కాళ్ల దగ్గరే పడి ఉండేలా చేశారు. కానీ వీటన్నింటికీ భిన్నంగా %SC ,ST,BC% మైనార్టీ అగ్రవర్ణ పేదలను కలుపుకుంటూ ముందుకు సాగి భారత దేశ మనువాద రాజకీయ ముఖచిత్రాన్ని బహుజన జాతుల ముఖచిత్రంగా మార్చిన యోధుడు మాన్యశ్రీ కాన్సీరామని సురేష్ అన్నారు.సామాజిక పరివర్తన కొరకు,రాజ్యాధికారం కొరకు పోరాడి అసువులు బాసిన మహాత్మ జ్యోతిరావు పూలే ,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల ప్రతిరూపం మాన్యశ్రీ కాన్షీరాం అని సురేష్ అన్నారు. దానికి కారణం బీఎస్పీ పార్టీని ఏర్పాటు చేసి భారతదేశానికి గుండెకాయ అయినా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దళిత మహిళ అయినా మాయావతి గారిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేయడమేనని ఆయన అన్నారు. అనాదిగా వేల సంవత్సరాలు అధికారం నోచుకోని బహుజన జాతుల ప్రజల పాదాలను దేశ పార్లమెంట్ గుండెల మీద మోపిన ఘనుడు కాన్షీరాం సురేష్ అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గంలో పోటీ చేస్తాం

గత శాసనసభ ఎన్నికలలో నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతి ఓటర్ గుండెను తాకిందని,గ్రామ గ్రామాన పార్టీకి అన్ని పోలింగ్ బూతులలో ఓట్లు నమోదు అయ్యాయని . దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ నాయకత్వంలో ఎక్కువ మొత్తంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తామని సురేష్ తెలిపారు.

**అధికారం ముఖ్యం కాదు - జాతి మనుగడ ముఖ్యం**

పుంగనూరు లోబిఎస్పీకి అధికారం ముఖ్యం కాదని జాతి మనుగడ ముఖ్యమని, మతతత్వ రాజకీయాల కుతికి పిసికిన మాన్యశ్రీ కాన్షీరామ్ స్ఫూర్తితో పుంగనూరులో దళితుల మీద దాడులు చేసే కుట్రలను, అక్రమ కేసులు పెట్టే విధానాన్ని ఎండగడతామని సురేష్ తెలిపారు. అధికార మదం చూపిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా నడిస్తే తగిన బుద్ధి చెబుతామని సురేష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ యువ నాయకులు లాయర్ శ్రీనివాస్ ,అధ్యక్షులు పద్దిగాళ్ల ఆంజప్ప బాల, సుబ్రహ్మణ్యంబ, జీవి నాగరాజు , కమ్మిరెడ్డన్న,బిఎస్పీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహుజనుల రాజ్యాధికార దిక్సూచి మాన్యశ్రీ కాన్సీరామ్

## జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు

**రిపబ్లిక్ న్యూస్ : పీలేరు అక్టోబర్ : 9**

బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరామ్ 19 వర్ధంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక భారతీయ అంబేద్కర్ సేన కార్యాలయం నందు బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు విచ్చేసి కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ 1934 మార్చి 15వ తేదీన పంజాబ్ రాష్ట్రం రోపాల్ జిల్లా, కావాస్ పూర్ గ్రామంలో హరి సింగ్ , బిసన్ సింగ్ కౌర్ దంపతులకు జన్మించిన మాన్యశ్రీ కాన్సీరామ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పుట్టిన ఊరును కన్న తల్లిదండ్రులను వదిలి వచ్చి వివాహం చేసుకోకుండా ఉత్తరప్రదేశ్ అది పెద్ద వైశాల్యం కలిగిన రాష్ట్రాన్ని ఎంచుకొని బహుజనలకు రాజ్యాధికారాన్ని అందించిన మహనీయుడు కాన్సీరామ్ అని వీరు కొనియాడారు. అదేవిధంగా ఉన్నత విద్యాభ్యాసం చేసిన



కాన్సీరామ్ రక్షణ శాఖలో సైంటిస్ట్ గా పనిచేస్తూ అంబేద్కర్ రాసిన కులం నిర్మూలన పుస్తకాన్ని చదివి దాని ప్రభావంతో తన ఉద్యోగానికి రాజీనామా చేసి తరతరాలుగా బహుజనలను అణిచివేస్తున్న కుల వివక్షతను ఎదిరించి బహుజన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించి భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు మొట్టమొదటి దళిత సమాజ వర్గానికి చెందిన మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన మహనీయుడు బహుజనుల దిక్సూచి ,పీడిత జనులను విముక్తి కోసం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తన జీవితం చివరి వరకు కృషి చేసి,ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని తన తుది శ్వాస వరకు పోరాడిన యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ,పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి కలలను నిజం చేస్తూ, ఓట్లు మావి–సీట్లు మీవా అని నినదించి పీడిత కులాలకు రాజ్యాధికారాన్ని రుచి చూపించిన వ్యక్తి కాన్షీరామ్ అని ఏ సమాజం నుంచి పుట్టామో ఆ సమాజం రుణం తీర్చుకోవాలని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఉద్యోగులకు బోధిస్తూ 'పే బ్యాక్ టు ది సొసైటీ' అనే నినాదంతో చైతన్యం నింపి భవిష్యత్తు తరాలకు మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు కాన్సీరామ్ అని కావున ఇకనైనా బహుజన సిద్ధాంతాన్ని కాన్సీరామ్ మార్గాన్ని ఎంచుకొని బహుజనులు రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు యర్రబల్లి మల్లికార్జున గుండ్లూరు రవీంద్ర, దపెపల్లి ఆనంద, ముల్లంగి గురవయ్య, మూడే రమేష్ నాయక్, తరిగొండ ఆనంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా రాయికల్ జడ్పిటిసి గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అనుపురము చిన్న లింబాద్రి గౌడ్

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 9, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా లోకనుపురం గ్రామం తున్న తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి జడ్పిటిసి స్థానానికి రాయికల్ అభ్యర్థిగా అనుపురము చిన్న లింబాద్రి గౌడ్ పోటీ చేస్తున్నానని ప్రకటించారు రాయికల్ మండలంలో సుపరిచితులు ప్రతి గ్రామంలో అతనితో సత్య సంబంధాలు ఉన్నాయి ప్రజాసేవలో ముందుండి ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన నుండి ఇటిక్యాల గ్రామంలో ఒక కార్యకర్త స్థాయి నుండి ఎదిగి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు అతనికి మండలంలో ప్రతి గ్రామానికి పరిచయాలు పెంచుకొని సోమనారాయణరెడ్డి ద్వారా అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సంబంధాలు ఉన్నాయి తాను పోటీ చేస్తున్న రాయికల్ మండలాన్ని పూర్తిఅభివృద్ధి చేస్తూ అన్ని విధాల ప్రజలతో సంబంధాలు ఉంచుకుంటూ గ్రామాలకు తోడ్పడుతానని జడ్పిటిసి గా నన్ను గెలిపించాలని ప్రజలను కోరుతున్నాడు రాయికల్ మండల పరిధిలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ వారిలోకి దిగారు రాయికల్ మండల ప్రజలకు సేవ చేయాల ఉద్దేశంతో తాను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి రైతుల సంక్షేమం యువత ఉపాధి అవకాశాలు పెట్టే విదివి పెట్టాలని తన ప్రాధాన్యాలు పేర్కొన్నారు మాట్లాడుతూ రాయికల్ మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను జడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి రంగం సిద్ధమవుతు%శీ%డగా తెలుగుదేశం పార్టీ నుండి అధిష్టాన వర్గం నుండి ఎలాంటి సమాచారం లేదు తెలుగుదేశం పార్టీనుండి బిఫామ్ మాత్రం రాలేదు

# ట్రైనీ ఎస్ఐ గా మణికంఠేశ్వర రెడ్డి



**చౌడేపల్లి అక్టోబర్ 09 రిపబ్లిక్ న్యూస్**చౌడేపల్లి మండల ట్రైనీ ఎస్సైగా మణికంఠేశ్వర రెడ్డి నియమితులయ్యారుఅనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలానికి చెందిన వి మణికంఠేశ్వర్ రెడ్డి, 2024 బ్యాచ్ సబ్ ఇన్స్పెక్టర్గా సెలెక్ట్ అయ్యి చిత్తూరు జిల్లాకు అలాట్ చేయడం జరిగింది, ప్రస్తుతం ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్గా ఒక నెలరోజుల పాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్గా విధులు నిర్వర్తించుటకు గాను చౌడేపల్లి పోలీస్ స్టేషన్కు ఉన్నతాధికారులు పంపించారు, మణికంఠేశ్వర్ రెడ్డి గారి యొక్క క్వాలిఫికేషన్ బి.టెక్ , గతంలో అనంతపురం జిల్లాలో మణికంఠేశ్వర్ రెడ్డి 2018 బ్యాచ్ కానిస్టేబుల్ గా కూడా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఇక్కడ పుంగనూరు రూరల్ సీఐ శ్రీ ఎం రాంభూపాల్ పర్యవేక్షణలో మరియు చౌడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి నాగేశ్వరరావు పర్యవేక్షణలో ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ మణికంఠేశ్వర్ రెడ్డి ఈరోజు నుండి ఒక నెలరోజుల పాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తారు.

# మనూర్ మండలానికి చెందిన ముఖ్య కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే దిశ నిర్దేశం

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ సన్నద్ధం దిశా నిర్దేశంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 9 ప్రజా రిపబ్లిక్ న్యూస్**



లినారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలానికి సంబంధించిన అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలతో మండల కేంద్రంలో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కార్యముక్తులై కంకణ బద్ధులై ముందు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చని పతాకాలను ఇంటింటికి గడపగడపకు తీసుకెళ్లి వారి మనుగడను ఎండగట్టాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరికైతే పోటీ చేస్తారో వారికి ప్రతి కార్యకర్త అండగా నిలిచి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎవ్వరు కూడా బాధ బేధాలు పెట్టుకోకుండా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. వారితో పాటు మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ జడ్పీటీసీ నాగేందర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం,రాజశేఖర్ రెడ్డి,శివాజీ పటేల్,పండరి,సుధాకర్ పటేల్,నాగప్ప పటేల్, జైపాల్ రెడ్డి, శివకుమార్,జనార్దన్ రెడ్డి,అశోక్ రెడ్డి,ముజామిల్,నగేష్ సెట్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం

# 42% బిసి రిజర్వేషన్ అడ్డుకున్న వారికి భవిష్యత్తులో సమాధానం చెప్పక తప్పదు

## మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ ..

**తాండూరు అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**



హై కోర్టు లో బిసి 42% రిజర్వేషన్ బిల్లు పై స్టే తీసుకొని అడ్డుకున్న వారికిభవిష్యత్తులో బిసి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు రాజుగౌడ్ అన్నారు. గురువారం ఆయన సోషల్ మీడియాలో ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లు పై హైకోర్టు స్టే విధించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. స్టేకు కారకులైన రాజకీయ పార్టీ నాయకులకు భవిష్యత్తులో బిసి ప్రజలు సమాధానం ఇస్తామన్నారు. 1991లో బీపీ మండల్ కమిషన్ వేసినప్పుడు బీసీల రిజర్వేషన్లను అడ్డుకున్న వారి వారసులే నేడు కూడా రిజర్వేషన్లను అడ్డుకున్నారని విమర్శించారు. దేశంలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎసీ, మైనార్టీలు ఉన్నారని , 10శాతం ఉన్న వర్గాలు బీసీలను అణగదొక్కాలనే ప్రయత్నాలు ఉరుకునేది లేదని అన్నారు.బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కోసం పోరాటం చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ పై బ్రహ్మాస్త్రం ఈ బాకీ కార్డు



**తాండూరు అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని వారి నివాసంలో కాంగ్రెస్ బాకీ కార్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రభుత్వం చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవడంలో విఫలమైన ఈ ప్రభుత్వం చీమ కుట్టినట్లైనా వ్యవహరించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అడ్డగోలు హామీలతో, అబద్దాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ ఉందో తెలియజెప్పడానికి కాంగ్రెస్ బాకీ కార్డు బ్రహ్మాస్త్రంలా పనిచేయబోతుందన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి చైతన్యవంతం చేస్తామన్నారు.ం

# రాయికల్ కొత్త బస్టాండ్ ప్రారంభించారా-?

## రాత్రిళ్ళు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది ??

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 9, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల్ జిల్లా రాయికల్ కొత్త బస్టాండ్ ప్రారంభం అవుతుందా లేదా అని వాట్సప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టుతున్నాయిరాత్రుళ్లు అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయి సిగరెట్లు మందు తాగి వాళ్ళకి అడ్డాగా మారి%శీ%ది అని వివిధ విధంగా కామెంట్ చేస్తున్నారు ఎవరికి తోచిన విధంగా వారి ఆవేదన వెలుబుచ్చున్నారు ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా అంగడి బజార్లు చూసుకుంటూ గాంధీ విగ్రహం ద్వారా కొత్త బస్టాండ్ కు బస్సులు నడపాలని జగిత్యాల డిపో మేనేజర్ కల్పనా ను రాయికల్ ప్రజలు కోరుతున్నారు

## రాయికల్ పట్టణానికి అమృత్ 2. 0 శుద్ధి నీరు సరఫరా కొరకై

# కేంద్రం 15 కోట్ల 20 లక్షలు నిధులు మంజూరు...

**ినిదులు మంజూరు అయి 17 నెలలు గడుస్తున్నా పనులు జరగడము లేదు - గత పాలకవర్గముది తప్పు? లేక అధికారులు తప్పు??**

**- రాయికల్ పట్టణంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి పట్టణ యువత**

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 9, ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజలతో ఎన్నుకోబడ్డ నాయకుడు ఉండి కూడా ఆ ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారు ముఖ్యంగా 2024 మే నెలలో అమృత్ 2.0 మంజూరు చేయబడ్డ 15 కోట్ల 20 లక్షలు నిధులను ఉపయోగించుకునే విధంగా పోయిన పాలకవర్గం ఎందుకు చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

ప్రభుత్వం నుండి నిధులు వచ్చినయ్ అంటే ఒక నాయకునిగా తెలుసుకొని దానిని మా పాలకవర్గం ద్వారా విచారించి సమస్యలు తెలుసుకుని ముందుకు తీసుకుపోయే వారే నాయకులు

ఇప్పుడు ప్రస్తుతం ఏ పాలకవర్గం లేదు ఉన్న ప్రభుత్వ అధికారులు రాయికల్లో ఒక కమిటీ అనేది లేక ఇలాంటి సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ప్రజలకు రాకుండా చూస్తుంటుంది ఆ కమిటీ కానీ గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధి కమిటీ అని ఉండేది మున్సిపాలిటీ వచ్చిన నుండి అలాంటి కమిటీలు వెయ్యక రాయికల్ పట్టణాన్ని కు%శీ%టుపరిచారు ఇప్పటికైనా రాయికల్ అన్ని పార్టీల వారు ప్రజాసంఘాలు విద్యావేత్తలు రాజకీయ నాయకులు ముఖ్యంగా యువత మహిళా మణులతో ఓ కమిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని రాయికల్ యువత కోరుతుంది

“”సమస్య వచ్చినప్పుడు కాదు సమస్య రాకుండా ఉండేటానికే కమిటీ””అలాంటి కమిటీలను ఏర్పాటు చేయాలి దీని ద్వారా రాయికల్ పట్టణానికి వారి సలహాలు తీసుకొని ప్రజాప్రతినిదుల తో అయినా ప్రభుత్వ ఉద్యోగులైన సమస్యలు పరిష్కరించేందుకు బాగుంటుంది ఒక చిన్న విషయం రాయికల్ పట్టణంలో దాదాపు 2000 కోతులు ఉన్నాయి తెల్లవారు లేచిన నుండి రాత్రి 8 గంటల వరకు వాటితో మహిళలు పెద్దలు పోరాడుతూ కొన్ని సందర్భాల్లో అవి దాడి చేసేన సంఘటన చాలా ఉన్నాయి అందుకే తప్పనిసరి ఒక కమిటీ మాత్రం అవసరం దీని గురించి రాజాకీయ నాయకులు ప్రయత్నించాలని పట్టణాలకు మంచినీరు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ పథకం ద్వారా రాయికల్ పట్టణానికి ప్రజలకు మంచినీటిని అందించే 2024 మే నెలలో 15 కోట్ల 20 లక్షల రూపాయలు నిదులు అమృత్వనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం టెండర్ కుడా పిలిచి%శీ%ది 17 నెలలు గడుస్తున్న పనులకు మోక్షంలేదు

రాయికల్ పట్టణం మొదలు మేజర్ గ్రామపంచాయతీగా నుంచి మున్సిపల్టిగా అభివృద్ధి అయింది పట్టణంలో 12 వార్డులు ఉండగా 26వేల జనాభా ఉంది పట్టణంలో మొత్తం ఐదు వేల వరకు గృహాలు ఉండగా ఇందులో నాలుగు వేల 456 ఇళ్లకు నల్ల కనెక్షన్లు ఉన్నాయి ఇంతవరకు నల్ల కలెక్షన్ లేనివారికి అమృత్యుజలము కింద ఉచిత నల్ల కలెక్షన్ ఇచ్చి మంచినీటివి సరఫరా చేయాల్సింది అమృత్ పథకము రెండు సంవత్సరముల వ్యవదిలో పూర్తి చేయాలి కానీ ఇప్పుడు 17 నెలలు కావస్తుంది ఇంకా 7 నెలలు మాత్రమే ఉంది దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాయికల్ పట్టణ నాయకులు ముందు ఉండాలి

ప్రజలకు ప్రస్తుతం నాలుగు ట్యాంకుల ద్వారా అధికారులు ఇంటింటికి నల్లాల ద్వారా నీరు అందిస్తున్నారు కోరుట్ల రోడ్లో గల వాటర్ ట్యాంకు నుంచి 250000లీటర్లు జిఎంఆర్ ట్రస్ట్ సమీపంలో ట్యాంక్ ద్వారా 200000 లీటర్లు వడ్డెర కాలనీ సమీపంలోని వాటర్ ట్యాంక్ ద్వారా 250000లీటర్లు వీరాపూర్ రోడ్డులో గల వాటర్ ట్యాంక్ నుండీ 90000 లీటర్ల నీరు నాలుగు ట్యాంకులో నుంచి పట్టణ ప్రజలకు నిత్యం నీరు సరఫరా జరుగుతుంది అని చూస్తున్నారు ప్రజలకు నాలుగు ట్యాంకుల ద్వారా నిత్యం అధికారులు ఇంటింటికి నల్లాలు ద్వారా నీటిని అందిస్తున్నారు ప్రజలకు నిత్యం నీటి సరఫరా జరుగుతుంది



అయితే పెరిగిన జనాభాతో ఈ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా ఇబ్బందులు అయితే అభివృద్ధి 2. 0 పథకం ప్రారంభమైన పట్టణ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తొలిగిపోనున్నాయి

ముఖ్యంగా చేపట్టవలసిన పనులు ఏందంటే అమృత్యు పనులు ప్రారంభమైతే 250000 లిటర్ల సమర్థ్యమునీటి నుంచి 15 కిలోమీటర్ల మంచినీటి పైప్లైన్ 160000 లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మిస్తారు అలాగే ఇప్పుడు వరకు పట్టణంలో అమృత్యు జలపథకం నిజానికి రాయికల్ పట్టణంలో 2. %వా% పథకానికి భూ సమస్య కారణమే ఇంతవరకు ప్రారంభం అయితే పట్టణంలోని పలు ప్రాంతాల్లో అధికారులు నిర్మాణానికి భూమిని పరిశీలించి ఫలితం లేకుండ పోయిన కానీ పట్టణశివారులో ఎత్తైన ప్రాంతం లేకపోవడం చుస్తే ఇబ్బందికరంగా మారింది గ్రావిటీ ద్వారా పట్టణంలోని మంచినీటి ట్యాంకులకు అమృత్ ట్యాంక్ నుండీ నిత్యం నీటి సరఫరా జరగాల్సి ఉంది దీని కొరకై అధికారులు అనువైన స్థలం కోసం జాప్యం జరిగింది

రాయికల్ పట్టణ ప్రజలకు శుద్ధ తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కింద 15 కోట్ల 20 కోట్ల నిదులు మంజూరి చేసి 17నెలలు కావస్తుంది పనులు ప్రారంభం కాకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది గతంలో అధికారులు గుర్తించిన నాగారం వాడ మార్కెట్ ఏరియా పోచమ్మ వాడ అంబేద్కర్ నగర్ వీరాపూర్ రోడ్ ఇందిరానగర్ ఎంపీడీవో కార్యాలయం ఇందిరమ్మ కాలనీ తురుగకాశి కాలనీలు ప్రధానంగా తాగునీటి ఇబ్బందితో బాధపడుతున్నాయి ఈ ప్రాజెక్టు ద్వారా 12 వార్డుల్లో నివసించే సుమారు 20 వేల మందికి తాగునీరు అందించవలసి ఉంది

ప్రభుత్వ భూమి కొలత ల్యాండ్ అక్రిజేషన్ అనుమతులు రాక జాప్యం నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది పట్టణ ప్రజలందరూ మునిసిపల్ రెవెన్యూ అధికారులు ఇటీవల రాయికల్ పట్టణములోని 988 సర్వేనెంబర్ లో కురుమ మల్లారెడ్డి నారాయణరెడ్డిలకు చెందిన మొత్తం 20 గుంటల భూమి ఎంపిక చేసి ల్యాండ్ అక్రిజేషన్ను ఉన్నత అధికారులకు అందచేశారు అయితే భూసేకరణ సంబంధించిన అనుమతి ఇంకా రాకపోవడంతో అమృత్స్ అమలు తీవ్ర జాప్యాము జరుగుతుంది

ఇప్పటికైనా రాయికల్ ప్రజాప్రతినిధులు నాయకులు ఒక కమిటీ వేయాలని అందులో మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ సర్పంచులు తురక రాజిరెడ్డి మచ్చా నారాయణ ఎద్దండీ భూమిరెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్ పడిగేలారవీందర్ రెడ్డి రాయికల్ సింగల్ వీ%శీ%డో అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి పద్మశాలిసేవా సంఘం మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం ప్రస్తుతం ఉన్న అధ్యక్షుడు భోగ రాజేశం మేకల రమేష్ మాజీ కౌన్సిలర్లు తురక శ్రీధర్ రెడ్డి ఎలిగేటి అనిల్ బొమ్మ కంటి రాంగోపాల్ బొడ్డం మోహన్ రెడ్డి మైనార్టీ నుండి సోయల్ మహమ్మద్ శంసిరుద్దీన్ మహిళల నుండి పీప్పోజి అనసూయ ను తీసుకోని ఒక కమిటీని వేస్తే బాగుండును ఇది కాక మీకు నచ్చిన విధంగా పనులు జరగాలి దాని కొరకు ఎవరున్నా సంతోషమే ఈ విషయమై రాయికల్ మున్సిపల్ కమిషనర్ కే మనోహర్ గౌడ్ అడుగగా రైతులవద్ద భూసేకరణ జరిగింది యాక్టివేషన్ చేసి 60 రోజులు గడు ముగిసింది రైతులను%శీ%డి సేకరించిన భూమికి ఉన్నతాధికారుల ఆదేశాలతో మున్సిపల్ నుండి లేదా అమృత్ స్కీమ్ నుండి నగదు చెల్లించాలి భూమిని ప్రభుత్వ ఆధీనం తీసుకునే ప్రక్రియ కొనసాగుతుంది ఈ ప్రక్రియ ముగియగానే ప్రారంభోత్సవం జరుపుతామణి మున్సిపల్ కమిషనర్ అన్నారుఇదిలా ఉండగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి అలాగే కలెక్టర్ సత్యప్రసాద్ను కాంట్రాక్టు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని రాయికల్ పట్టణ ప్రజల కోరుతున్నారు

## రాయికల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట పటిష్టమైన పోలీసు బందోబస్తు

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 9, ( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక ఎన్నికల కోసం రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఏఎస్ఐ దేవేందర్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు రాయికల్ మండలంలో ఎంపీటీసీగా జడ్పిటిసి గా పోటీ చేస్తున్న అభ్యర్థులు రాయికల్ మండల ప్రజా పరిషత్ లోని నామినేషన్ వేయాలి అందుకొరకై కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు దేవేందర్ ఏఎస్ఐ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు



## నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కువైట్ చేరుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా....

### ఘనంగా స్వాగతం పలికిన స్దానిక జమాత్ మత పెద్దలు

**మదనపల్లి(రిపబ్లిక్ న్యూస్)**
కువైట్ ప్రజల ఆహ్వానం మేరకు కువైట్ పర్యటన నిమిత్తం వెళ్ళిన మదనపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కువైట్ జమాత్ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు.నాలుగు రోజుల పర్యటనలో శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొంటారు..




## మదనపల్లె వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి....

### నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించండి...

### పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశం...

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్)**
మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణపై ప్రత్యేకదృష్టి సారించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు.మదనపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ గురువారం స్థానిక డిఎస్పి మహేంద్రతో కలిసి ఆకస్మికంగా తనిఖీచేశారు. స్టేషన్ సిబ్బంది వివరాలుతో పాటు, స్టేషన్లో నేరాలకు సంబంధించిన కేసుల నమోదు వివరాలు పరిశీలించారు.నైట్ బీట్లను అప్రమత్తంచేసి చోరీలు,నేరాలు గొడవలు జరగకుండా చూడాలన్నారు.కమ్యూనల్ సమస్యలు ఏవైనాఉంటే అప్పటికప్పుడే సమాచారం అందించాలన్నారు.అంకితభావంతో పనిచేయాన్నారు..రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని,మత్తు పదార్థాలు,సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని స్టేషన్ అధికారికి సూచించారు.



## సమాచార హక్కు చట్టం సమస్యలు

# పరిష్కరించడం లో మెదక్ జిల్లాకుద్వితీయ స్థానం

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9( రిపబ్లిక్ న్యూస్ )**
19 నెలల కాలంలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో నిబద్ధతకు ప్రతిభా పురస్కారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయిఈ నేపథ్యంలో... బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ %ూ×ూ%,బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు ఈ క్రమం లో... గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా ద్వితీయ అవార్డు ను అందుకున్నారు %=×% దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ... పెండింగ్ లేకుండ వ్యవహారిస్తున్నందుకు గానుబెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా మెదక్ జిల్లా ఎంపిక



అయిన సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ అవార్డు ను తీసుకున్నారు మెదక్ జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డు లు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దిశా నిర్దేశం లో వివిధ శాఖల అధికారులు గా పని



చేయడం గర్వం గా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారుఎప్పటికప్పుడు %=×% దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని... పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా... లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని... ఈ సందర్భంగా అధికారులు తెలిపారు

# స్వదేశీ ఉత్పత్తులే దేశ ఆర్థిక బలం

## మన ఊరి వ్యాపారులను ప్రోత్సహిద్దాం - దేశాన్ని బలపరుద్దాం!

### మన ఊరు .. మన దుకాణం కార్యక్రమంలో హరీష్ బాబు పిలుపు

**శ్రీ సత్యసాయి అక్టోబర్ 09,(రిపబ్లిక్ న్యూస్):**
భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వదేశీ ఉత్పత్తి %-% మన దేశ ఆర్థిక వ్యవస్థకు భరోసా, మన ఊరు %-% మన దుకాణం అనే నినాదాలతో స్వదేశీ అవగాహనను ప్రజల్లో పెంపొందించే కార్యక్రమాన్ని ధర్మవరం రెడీమేడ్ వస్త్ర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు దేశాన్ని ఆర్థికంగా బలపడించే దిశగా తీసుకెళ్తుందని పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులను వాడటం అంటే మన దేశంలో తయారయ్యే వస్తువులను ఆదరించడం, స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించడం, దేశీయ వ్యాపారాలకు కొత్త ఊపిరి ఇవ్వడమేనని తెలిపారు. మనం స్వదేశీ వస్తువులు వినియోగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని ఆయన వివరించారు.



విదేశీ వస్తువుల కంటే మన దేశంలో తయారైన ఉత్పత్తులను వాడడం ద్వారా మన దేశంలోనే డబ్బు తిరుగుతుందని, అదే నిజమైన దేశభక్తి అని ఆయన పేర్కొన్నారు. ఇక మన ఊరు %-% మన దుకాణం అనే ఆలోచన మన ఊరు, మన ప్రాంతం ఆర్థికంగా ఎదగడానికి కీలకమని హరీష్ బాబు అన్నారు. పెద్ద మాల్స్ లేదా కార్పొరేట్ వ్యాపారాల కన్నా మన ఊరిలో ఉన్న చిన్న వ్యాపారులను, దుకాణదారులను, కూలీలను, హస్తకళాకారులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన వివరించారు. మన ఊరిలోని దుకాణంలో కొనుగోలు చేస్తే ఆ లాభం మన ఊరికి తిరిగి వస్తుందని, అదే నిజమైన గ్రామీణాభివృద్ధి అని ఆయన చెప్పారు. ఇది కేవలం ఒక కొనుగోలు నిర్ణయం కాదు, ఇది ‘ఆత్మనిర్భర్ భారత్’ సెల్ఫ్ రిలియెంట్ ఇండియా దిశగా ప్రతి భారతీయుడు వేయగలిగిన ఒక బలమైన అడుగని ఆయన స్పష్టం చేశారు. ధర్మవరం రెడీమేడ్ వ్యాపార సంఘం ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల హరీష్ బాబు అభినందనలు తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా మీరు దేశానికి సేవ చేస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన వోకల్ ఫర్ లోకల్ ఆలోచనకు ఇది మంచి ప్రతిస్పందన అని తెలిపారు. ప్రతి భారతీయుడు మేడిన్ ఇండియా అని ముద్రపడ్డ ఉత్పత్తులను వాడాలని, మన ఊరి వ్యాపారులను ప్రోత్సహించాలని, అప్పుడు మాత్రమే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ధర్మవరం ప్రజలు, వ్యాపారులు, యువత, మహిళలు ఈ ఆలోచనకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రెడీమేడ్ వ్యాపార సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, వ్యాపారులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కర్నూలు లాడ్జీలలో, చెక్ పాయింట్లలలో ముమ్మరంగా తనిఖీలు.







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9)**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు అక్టోబర్ 16న కర్నూలు కు ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా కర్నూలు పట్టణ సరిహద్దులలో మరియు ప్రధాన మార్గాల్లో చెక్‌పాయింట్లు ఏర్పాట్లు చేసి తనిఖీలు చేపట్టాలని, లాడ్జీలలో తనిఖీలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పూల్లురు టోల్గెట్‌కర్నూలు త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నంద్యాల చెక్ పోస్టుకర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఉల్చాల రోడ్డు జంక్షన్, గుత్తి పెట్రోల్ దగ్గర ఓర్వకల్లు పోలీసుస్టేషన్ పరిధిలోని నన్నూరు టోల్ గేట్ దగ్గర చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ చెక్ పాయింట్ల లలో , లాడ్జీలలో పోలీసు అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు అనుమానిత వ్యక్తులను లేదా వస్తువులను గుర్తించడానికి పకడ్బందీగా తనిఖీలు చేపట్టారు. ప్రధానమంత్రి పర్యటించే మార్గాల్లో, ముఖ్యంగా సందర్శించే ప్రాంతాల చుట్టూ కర్నూలు పోలీసులు నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.

# తెలంగాణ బంద్ విజయవంతం చేయండి

## పోలవేణి నరేష్ రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు




**రామగుండం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 9**
: రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు నరేష్ బీసీ కులాలను అనుగదొక్కే ప్రయత్నంలో అగ్రవర్ణ కులాల వారు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ ప్రజా సంఘాలు సిద్ధంగా ఉన్నాయని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు నరేష్ అన్నారు రేపు జరగబోయే తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని, ఎందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు

# గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు సహకరించండి

## గ్రంథాలయ సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలి -జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 09,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు అన్ని విధాలతోడ్పాటుఅందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ కోరారు. గురువారం ఉదయం అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ లో అనంతపురం ఉమ్మడి జిల్లాల 2025- 26 వార్షిక బడ్జెట్ సర్వసభ్య సమావేశం జరిగింది.జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా గ్రంధాల సంస్థ పర్సన్ ఇంచార్జ్ శివ్ నారాయన్ శర్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 61 గ్రంథాలయాల ద్వారా ప్రజలకు, పాఠకులకు సేవలు అందించడం జరుగుతున్న నేపథ్యంలో దాతలు,స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి గ్రంథాలయాలను అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా దత్తత తీసుకోవచ్చునని కోరారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు నిధులు సమకూర్చిన దాతల యొక్క పేర్లను గాని లేదా వారు సూచించిన పేర్లను సంబంధిత గ్రంథాలయాలకు నామకరణం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తన వంతుగా కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రంథాలయాల్లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగ సిబ్బంది లో సమన్వయం కొరవడినదని గుర్తించడం జరిగిందని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. శాఖకు మంచి పేరు తెచ్చే విధంగా తమ పనితీరునుమెరుగుపరుచుకోవాలని అలాగే వారి పరిధిలో ఉన్న ఆయా గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కొరకు సమగ్ర ప్రణాళికరూపొందించాలన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి పరచడంతో పాటు ప్రజలకు మరింత చేరువగా చేయడానికి గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు పాఠకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఆయా గ్రంధాలయాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల ద్వారా గ్రంథాలయాలకు రావలసిన బకాయి పనులను వెంటనే చెల్లించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయమై ప్రత్యేకంగా సమావేశం నుంచే సంబంధిత శాఖ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాలను



మెరుగుపరిచి వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను మంచి వాతావరణంతో తీర్చిదిద్దేందుకు సంపూర్ణ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. మరియు ముఖ్యంగా జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మూలమైన సి.ఎస్.ఆర్ నిధులు ప్రధానమని దీనికై దాతలు ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, పారిశ్రామికవేత్తలు తగినంతగా చేయూతనివ్వాలని కోరారు. గ్రంథాలయాలు నేటి సమాజంలో ఎంతో కీలక పాత్ర వహిస్తున్నాయని ప్రజలకు, విద్యార్థులకు, పాఠకులకు నిరుద్యోగ యువతకు ఎంతగానో దోహదపడుతున్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయాల వార్షిక ఆదాయ వ్యయములు గురించి కూడా జాయింట్ కలెక్టర్ సమావేశంలో సమీక్షించారు.

2025-26వార్షికసంవత్సరమునకు సంబంధించి మొత్తం రూ.17.12 కోట్ల బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ నిధులను తెప్పించి సిబ్బంది జీతభత్యాలు ఇతర మంజూరు మరియు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే గ్రంథాలయాల్లో మరమ్మత్తులు వస్తు సామాగ్రి, మరుగుదొడ్ల నిర్మాణం నిరుద్యోగ యువతకు అవసరమైన పోటీ పరీక్షల మెటీరియల్ ను తెలుగు మరియు ఇంగ్లీష్ భాషల్లో ఉన్న పుస్తకాలను ఎంపికచేసిఆయాగ్రంథాలయాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రంథాలయాల అభివృద్ధికి రూపొందించిన వార్షిక ప్రణాళిక నివేదికపై ఒక సందర్భంలో జాయింట్ కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి జిల్లా పంచాయతీ అధికారి వారిని సమన్వయం చేసుకొని బడ్జెట్ రూపొందించాలన్నారు. జిల్లాలోని శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాల స్థానంలో



కొత్తవాటి భవనాల నిర్మాణాలకు తగినప్రణాళికను రూపొందించాలనిఆదేశించారుజిల్లా లోని ప్రతి గ్రంథాలయాల దగ్గర క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేసి గూగుల్ ఫామ్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని గ్రంథాలయ ఉద్యోగ సిబ్బంది పనితీరుపై కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని ఆదేశించారు. ఇందులో వచ్చే అభిప్రాయాలను నేరుగా తనకు తెలియజేయాలని ఆదేశించారు. రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ నిధులతో గ్రంథాలయ పుస్తకాలను పాఠకుల సౌకర్యార్థం తెప్పించాలని ఇందుకు ఉన్నతాధికారులతో తాను కూడా సంప్రదించి నిధులు అనుమతులు వచ్చే విధంగా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

రానున్న సమావేశంలో సమగ్ర వివరాలతో కూడిన నివేదికను ముందస్తుగా తనకు సమర్పించాలని గ్రంధాల సంస్థ కార్యదర్శిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రాంగణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠకులతో మాట్లాడుతూ ప్రస్తుతం గ్రంధాలయం ద్వారా అందుతున్న పుస్తక సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం సందర్శకుల రిజిస్టర్ లో జాయింట్ కలెక్టర్ సంతకం చేశారు.

ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటీ సభ్యులైన వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్, డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు, డిపిఓ ఏవో సోమశేఖర్, సమాచార శాఖ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, డిప్యూటీ లైబ్రరీ కమ్మన్న కిరణ్, రామాంజనమ్మ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి తగ్గింపు ఫలితాలు పేదల చెంతకు చేరాలి



**ఆత్మకూరు అక్టోబర్ 09 ( రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా జిఎస్టి గూర్చి ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమం చేపట్టారు. గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జ్ ఎంపీడీవో ఏవో నాగకృష్ణయ్య పాల్గొని సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ గురించి ప్రజలకు తెలియజేశారు. ఇందులో భాగంగానే ఆత్మకూరు ప్రాథమిక వైద్య కేంద్రంలోహాజరైన రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యవసరమందులమీద జీ ఎస్టీ శాతంకు తగ్గించి నట్లు మరియు కొన్ని మందుల మీద మరియు వైద్య పరికరాలపై 12 శాతం నుండి 5 శాతం కు తగ్గించించిన విషయము తెలియజేశారు. కూటమి ప్రభుత్వం మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా వ్యవసాయ పరికరాల మీద కూడా జీఎస్టీ రేట్లు తగ్గించి వ్యవసాయం పరికరాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుందని తద్వారా ప్రజలు ఎంతోకొంత సేవింగ్స్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు హాస్పిటల్ సిబ్బంది , ఎంపీడీఓ , మండల విద్యాధికారి నరసింహారెడ్డి,పంచాయతీ కార్యదర్శి సాధిక్ ఆత్మకూరు సచివాలయం సిబ్బంది, మెడికల్ షాప్ యజమానులు, ఇన్సూరెన్స్ కంపెనీల ఏజంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి లక్ష్యంగా పనిచేయండి

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయగిరిజమ్మ



**అనంతపురం జడ్పీ, అక్టోబర్ 09,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో డిపిఆర్ సి సమావేశ మందిరం నందు గురువారం"దిశా" (జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ) సమావేశం నిర్వహించారు. సమావేశానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ లు హాజరయ్యారు.




సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై అజెండా మేరకు సమీక్ష నిర్వహించారు. చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ మారిన వాతావరణ మార్పుల ప్రభావం వలన వైరల్ జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలుతున్నాయని, దీనిపై క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. రహదారి లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారు పండించిన పంటలను ట్రాన్స్ పోర్టు చేయడానికి ఇబ్బందుల వలన ఆర్థికంగా నష్టపోతున్నారు.కావున అధికారుల వారు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద గ్రావెల్ రోడ్డు వేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా సూచించారు. అదే విధంగా ఓ అండ్ యం స్కీములకు గాను జిల్లా పరిషత్ కి పలు మునిసిపాలిటీల నుండి రావలసిన బకాయిలను చెల్లించే విధంగా జిల్లా కలెక్టరు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఆర్.డి.టి సంస్థ అందించిన సేవలు గుర్తుపెట్టుకుని, యఫ్.సి.ఆర్.ఎ రూల్స్ సడలించి ఆర్.డి.టి సంస్థను, అనంతపురము జిల్లాను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురము పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.శివ శంకర్ , ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.వెంకట సుబ్బయ్య , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రజా సంక్షేమానికి మెరుగైన సేవలు

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్








**అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 09,(రిపబ్లిక్ న్యూస్):**
సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ తో భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరడం జరుగుతోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.గురువారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న శివశంకర్, రూప మెడికల్ షాపులలో సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ లో భాగంగా ధరల తగ్గింపుపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ లో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు, తనిఖీలు చేస్తున్నారన్నారు. ఇవాళ ప్రధానంగా మెడికల్ షాపులలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, మెడికల్ సెక్టార్ కి సంబంధించిన థీమ్ లో భాగంగా నేడు పలు మందుల దుకాణాలను తనిఖీ చేశామన్నారు. సామాన్యుల నుంచి మధ్య తరగతి వరకు అన్ని వస్తువుల మీద ధరలు తగ్గించామన్నారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం జీఎస్టీలో పలు అంశాలపై తగ్గింపు చేసి వినియోగదారులకు భారీగా ఊరట కల్పించే దిశలో నెల పాటు ఒక బృహత్తర కార్యక్రమం రాష్ట్రంలో చేపట్టి వివిధ వర్గాల ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. మెడికల్ కాలేజీల అంశం పీపీపీ మోడల్ అని, దానిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు ఏది అవసరమో, ఏది సమంజసమో వాటిని అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాకోవడం, విశాఖ రైల్వే జోన్, జీఎస్టీ తగ్గింపు వంటి పలు కార్యక్రమాలు చేసుకోగలుగు తున్నామని, ఇవన్నీ చంద్రబాబు నాయుడు చొరవ వలన జరుగుతున్నాయన్నారు.

**ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఐ రెన్యూవల్**
ఆర్డీటీ జిల్లాలో ఒక ఎన్జీఓ అని, ఎఫ్.సి.ఆర్.ఐ రెన్యూవల్ కోసం సీఎం రెండు సార్లు కేంద్రంతో చర్చించారని, వ్యక్తిగతంగా టేకప్ చేశారని, మొన్న జరిగిన సమావేశంలో హొంమంత్రితో కూడా సీఎం మాట్లాడారని, తొందరలోనే ఒక పాజిటివ్ వార్త వస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**తగ్గించిన ధరల ప్రకారమే మందులు**
తగ్గిన ధరల ప్రకారం మందులను విక్రయిస్తున్నారా లేదా అనేది దుకాణాల యజమానులను, వినియోగదారులను అడిగి తెలుసుకుని వివరాలను మంత్రి, ఎంపీ, కలెక్టర్ తనిఖీ చేశారు. తగ్గించిన ధరల ప్రకారమే మందులను విక్రయిస్తున్నామని మంత్రికి వివరించిన మెడికల్ షాపుల యజమానులు వివరించారు. షాపులలో జీఎస్టీ తగ్గింపునకు సంబంధించిన వివరాలు ప్రదర్శించారా అంటూ మంత్రి ఆరా తీశారు. అనంతరం పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం.. అనే పోస్టర్లను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, అసిస్టెంట్ కమిషనర్ సంజీవరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రెటరీ రంగారెడ్డి, మెడికల్ షాప్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.